సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ

14 సెప్టెంబర్ 2022 బుధవారం - అమరావతి

సంపుటి : 1 సంచిక : 213

# కోనసీమలో మరో వ్యాన్‌పిక్!



- రూ.27వేల కోట్ల కుంభకోణానికి జె-గ్యాంగ్ స్కెచ్
- 27వేల ఎకరాల భూములకు ఎసరు.. ఇప్పటికే పేదలకు బెదిరింపుల పర్వం
- ఈ భూములతో వ్యాన్ పిక్ తరహాలో బ్యాంకులను కొల్లగొట్టే వ్యూహం
- రహస్యంగా తీరప్రాంత గ్రామాల్లో సజ్జల, మిథున్ పర్యటనలు
- ఎమ్మెల్యే రేపాక నేతృత్వంలో తీర ప్రాంతంలో వైసీపీ దొంగల హల్‌చల్
- ఏవీఆర్ ఆయిల్స్ పేరుతో చమురు, సహజవాయువు వెలికితీత సాకు
- ఓఎన్ జిసి చేతులెత్తేసిన చోట తాము వెలికితీస్తామని అనుమతులు
- పచ్చని తీరంపై జగనాసురుడి కళ్లు - ఆందోళనలో తీరప్రాంతవాసులు



4

## అమరావతి ఉద్యమ అణచివేతకు జగన్‌రెడ్డి కుట్ర!

భూముల కుంభకోణంపేరుతో అకస్మాత్తుగా అరెస్టులు

రిమాండ్ తిరస్కరణ...41ఎ నోటీసులివ్వాలని ఆదేశం

వివరాలు 5వ పేజీలో..



## ఒక్క రాజధానికే కేంద్రం నిధులు

- సీఎం జగన్‌కు డిల్లీ ఝలక్!
- అజెండాలో స్పష్టం చేసిన కేంద్రం

6



# మహాపురుషుడి మైలురాళ్లు



## నెట్టెంపాడు

మహబూబ్ నగర్ జిల్లాలో
2 లక్షల ఎకరాలకు సాగునీరు
అందించడం కోసం
"నెట్టెంపాడు"
రూపకల్పన చేసిన
రైతు బాంధవుడు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## ప్రజల వద్దకే పాలన

సమస్యల పరిష్కారం కోసం
ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల
చుట్టూ తిరగకుండా, ప్రభుత్వ
యంత్రాంగమే ప్రజల వద్దకు
వెళ్లే వినూత్న కార్యక్రమానికి
1995 నవంబర్‌లో
శ్రీకారం చుట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

# "పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం"



#100YearsOfNTR #NTRLivesOn

# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 17-12-2017
స్థలం : అనంతపురం జిల్లా, ధర్మవరం
హామీ : 1. నియోజకవర్గానికో డీ అడిక్షన్ సెంటర్
2. బెల్టు షాపులు రద్దు

91 95% హామీల అమలు అంటే ఇదేనా?

## మందుకు మందేద్దాం!

### నియోజకవర్గానికో డీ అడిక్షన్ సెంటర్

అధికారంలోకి వస్తే మూడు దశల్లో నిషేధం • ప్రజాసంకల్ప యాత్రలో జగన్

ఆంధ్రభూమి బ్యూరో

అనంతపురం, డిసెంబర్ 17. మద్యానికి బానిసైనవారి కోసం ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక ఆసుపత్రి పెట్టి డీ అడిక్షన్ ట్రీట్మెంట్ ఇస్తామని రాష్ట్ర ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తాగునీరు దొరకని ప్రాంతాలెన్నో ఉన్నాయని, గ్రామాల్లో మరింత దుర్భరమైన పరిస్థితులున్నాయని, అయితే మద్యం దొరకని ఊరంటూ లేదని, ఒక్క ఫోన్ చేస్తే చాలు మద్యం ఇంటికే వచ్చేస్తోందన్నారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి రాగానే మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పాలన మొదలైన క్షణం బెల్టు షాపులను రద్దు చేస్తామన్నారు. ప్రజాసంకల్ప



రాఫుంచెరువు గ్రామంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో జగన్

కలిసి తమ సమస్యలు విన్నవించారు. రేషన్ కార్డులు ఇవ్వడం లేదని, పింఛన్లు రావడం లేదని, అధికార పార్టీ వారికే సంక్షేమ పథకాలు ఇస్తూ,

**నేడు** బెల్టు షాపు లేని ఊరు లేదు. రాష్ట్రంలో కొత్తగా ఒక్క డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయలేదు. మద్యం ధరలు పెంచి ప్రజల రక్తం పిండుతున్నారు.

# మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# కోనసీమలో మరో వ్యాన్ పిక్!

- రూ.27వేల కోట్ల కుంభకోణానికి జె-గ్యాంగ్ స్కెచ్
- 27వేల ఎకరాల భూములకు ఎసరు.. ఇప్పటికే పేదలకు బెదిరింపుల పర్వం
- ఈ భూములతో వ్యాన్ పిక్ తరహాలో బ్యాంకులను కొల్లగొట్టే వ్యూహం
- రహస్యంగా తీరప్రాంత గ్రామాల్లో సజ్జల, మిథున్ పర్యటనలు
- ఎమ్మెల్యే రాపాక నేతృత్వంలో తీర ప్రాంతంలో వైసీపీ దొంగల హల్‌చల్
- ఏవీఆర్ ఆయిల్స్ పేరుతో చమురు, సహజవాయువు వెలికితీత సాకు
- ఓఎన్ జిసి చేతులెత్తేసిన చోట తాము వెలికితీస్తామని అనుమతులు
- పచ్చని తీరంపై జగనాసురుడి కళ్లు - ఆందోళనలో తీరప్రాంతవాసులు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమలాపురం)

అడ్డగోలు సంపాదన, అధికారం కోసం సొంత కుటుంబ సభ్యులతో సహా ఎవరినైనా బలిపెట్టే స్వభావంగల నేరచరితుడు ఫ్యాక్షనిస్టు, దోపిడీదారుడైన జగన్‌రెడ్డికి రాష్ట్రప్రజలు దొంగచేతికి తాళాలిచ్చినట్లుగా 40నెలలక్రితం అధికార పగ్గాలు అప్పగించారు. ఇంకేముంది... కంచే చేనుమేసిన చందంగా తయారైంది ఆంధ్రప్రదేశ్ పరిస్థితి. ఎటువంటి అధికారం లేకుండానే తండ్రి పదవిని అడ్డుపెట్టుకొని లక్షకోట్లు దోచుకున్నగజదొంగ జగన్మోహన్‌రెడ్డికి అధికారపీఠం దక్కడంతో ఆయనచేసే అడ్డగోలు దోపిడీకి రాజముద్ర తోడైంది. తన తండ్రిహయాంలో వేటినైతేదోచుకొని వేలకోట్లు పోగేసుకున్నాడో అదేతరహాకుంభకోణాలను జగన్‌రెడ్డి 2.0 రిపీట్ చేస్తున్నారు. గతంలో దోపిడీ కారణంగా జైలుపాలైన ఓబులాపురం మైన్స్, లేపాక్షి నాలెడ్జి హబ్, వ్యాన్ పిక్‌లనే మళ్లీ లేటేస్టుగా పునరావృతం చేస్తూ ఈ మూడింటి ద్వారా దాదాపు 50వేల కోట్లరూపాయల అక్రమసంపాదనకు తెరలేపారు. గత మూడేళ్లలో ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ కుంభ కోణాల ద్వారా 2లక్షల కోట్లరూపాయలు దోచుకున్న జగన్..రాబోయే రెండేళ్లలో మరో మూడు లక్షల కోట్లు దోచుకునేందుకు పకడ్బందీగా స్కెచ్‌వేసి పక్కాప్రణాళికతో ముందుకు సాగుతున్నాడు. అయితే తాజా ఎపిసోడ్‌లో కథ పాతదే అయినా క్యారెక్టర్లను మాత్రం స్వల్పంగా మార్చి నయా దోపిడీ పర్వానికి తెరలేపారు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. అందులో భాగంగానే కోనసీమ అంబేద్కర్ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని సముద్రతీరంలోవ్యాన్‌పిక్ తరహా భారీ కుంభకోణానికి తెరలేపారు. ఆయిల్ అండ్ గ్యాస్ ఎక్స్ ప్లోరేషన్ పేరుతో దాదాపు 27వేల ఎకరాల దళితులు, మత్స్యకారుల భూములను కొట్టేసి వేల కోట్లరూపాయల దోపిడీకి మాస్టర్‌ప్లాన్ సిద్ధంచేశారు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.

## ఎవరీ ఎవిఆర్ ఆయిల్స్ లిమిటెడ్?

ఎవిఆర్ ఆయిల్స్ అండ్ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది ఒక అన్ లిస్టెడ్ కంపెనీ. ఈ కంపెనీ జగన్ రెడ్డి అధికారం చేపట్టడానికి సరిగ్గా నాలుగునెలల ముందు 2019 ఫిబ్రవరి 4వతేదీన చెన్నయ్ లో కేవలం లక్షరూపాయల పెయిడ్ అప్ క్యాపిటల్ తో 10లక్షల రూపాయల పెట్టుబడితో రిజిస్టర్ అయింది. జగన్ రెడ్డి అధికారం చేపట్టి 3 సంవత్సరాల 4నెలలు కాగా, ఎవిఆర్ మినరల్స్ స్థాపించి 3 సంవత్సరాలు 7నెలలు. ఒక్కమాటలో చెప్పాలంటే ఎటువంటి మౌలిక సామర్థ్యం, ఆర్థిక పరిపుష్టిలేని సూట్ కేసు కంపెనీ ఎవిఆర్ ఆయిల్స్ సంస్థ. దీనికి ప్రతాప్ చంద్ర శివ అనే వ్యక్తి డైరక్టర్ కాగా, ఫిలిప్ పోతెన్ అనే వ్యక్తి నామినీ డైరక్టర్ గా ఉన్నారు. ఎటువంటి కనీస మౌలిక వనరులులేని ఈ సంస్థ రాజోలు నియోజకవర్గంలోని సఖినేటిపల్లి, మలికిపురం మండలాల్లోని



సముద్రతీర ప్రాంతంలో ఆయిల్ అండ్ గ్యాస్ నిక్షేపాలు వెలికితీస్తామని 21-8-2021న ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా, ఏడాది క్రితం కనీస పరిశీలన లేకుండా ఎన్విరాన్ మెంటల్ క్లియరెన్స్ ఇచ్చారు.

## అంతా సజ్జల కనుసన్నల్లోనే!

అక్కడనుంచి కథ మొదలైంది. రాష్ట్ర సకలశాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి ఈ ప్రాంతంలోని ఒక గెస్ట్ హౌస్‌లో రెండురోజులు బసచేసి ఏం చేయాలనే విషయమై స్థానికఎమ్మెల్యే రాపాక వరప్రసాద్‌కు రూట్ మ్యాప్ ఇచ్చి...స్థానిక అధికారులకు త్వరగా పని పూర్తి చేయాలని అనధికారిక ఆదేశాలు జారీచేసి వెళ్లారు. దీంతో ఎవిఆర్ ఆయిల్స్ కంపెనీ ప్రతినిధులు, వైసిపి నేతలు రంగంలోకి దిగారు. రెండుమండలాల పరిధిలోని 24కిలోమీటర్ల విస్తీర్ణంలో 27వేల ఎకరాలు సేకరించాలన్నది సజ్జలగారి ఆర్డర్... ఎకరాకు 50వేలు ఇస్తాం... మర్యాదగా భూములు అప్పగించి వెళ్లండి... మీరు వెళ్లకపోయినా ఈ "యజ్ఞం" ఆగదన్నది వైసిపి నేతల చెబుతున్న మాటల్లోని సారాంశం. ఈలోపు మంత్రి పెద్దిరెడ్డి తనయుడు, ఎంపి మిధున్‌రెడ్డి ఈ ప్రాంతంలో రహస్యంగా పర్యటించడంతో దీనివెనుక ఎవరున్నారో పెద్దగా కష్టపడకుండానే తీరప్రాంత వాసులకు అర్థమైంది. అనాదిగా ఈభూములపైనే ఆధారపడి జీవిస్తున్నాం.మమ్మల్ని వదిలేయండని పలుమార్లు ఈ ప్రాంత రైతులు కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ స్పందనలో మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. సంబంధిత విజ్ఞాపన పత్రంతీసుకొని కనీసం రశీదు ఇవ్వడానికి కూడా ఉన్నతాధికారులు సాహసించలేదంటే ఏ స్థాయిలో వ్యవహారం నడుస్తుందో అర్థంచేసుకోవచ్చు.

## మూడుబావుల్లో చమురునిక్షేపాల వెలికితీతకు అనుమతి!

కెజి బేసిన్ పరిధిలోని సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం కేంద్రంగా మూడువెల్స్‌లో చమురు, సహజవాయువు నిక్షేపాలను వెలికితీస్తామని ఈ సంస్థ చెబుతోంది. ఇందుకు అవసరమైన ఆఫ్ షోర్ కార్యకలాపాల కోసం తాము KEI-RSOS పెట్రోలియం ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ (KRPEL)తో ఒప్పందం చేసుకున్నామని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు చెప్పి అనుమతులు తెచ్చుకుంది. గతంలో ఓఎన్ జిసి వారు డ్రిల్లింగ్ చేసి వయెబుల్ కాదని చేతులెత్తేసిన 2బావులతోపాటు మరో బావి కలిపి మూడు బావులకు ఎవిఆర్ సంస్థ కేంద్రంనుంచి అనుమతులు తెచ్చుకోవడం గమనార్హం. ఈ ఏడాది మార్చి 31న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సఖినేటి పల్లి మండలం కేశవదాసుపాలెం జడ్‌పి హైస్కూలులో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించగా, రైతులంతా తీవ్రంగా వ్యతిరేకించారు. ఇందుకు సంబంధించిన ప్రకటన సాక్షి దినపత్రికల్లో మార్చి 1వతదీన వెలువడింది. 30రోజుల్లో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ప్రకటనలో పేర్కొన్నారు. కేశవదాసుపాలెం ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత అధికారులు ప్రభుత్వానికి ఏమి నివేదిక ఇచ్చారో తెలియదు.

## వద్దంటున్నా తీరగ్రామాల్లో ఎవిఆర్ సర్వే!

ఆ తర్వాత ఎవిఆర్ ఆయిల్స్ కంపెనీ ప్రతినిధులు, కొందరు వైసిపి పేటిఎం బ్యాచ్ సొసైటీ భూములతో సహా జిరాయితీ భూముల్లో సర్వే చేయడం ప్రారంభించారు. కేసనపల్లి సిసిఎఫ్ సొసైటీ వారు ఈ సర్వేని అడ్డుకొని తమ భూముల్లో డ్రిల్లింగ్ కార్యకలాపాలు నిర్వహించడానికి వీల్లేదని పాలక మండలిలో తీర్మానించారు. భూములు ఇవ్వాలంటూ వైసిపికి చెందిన పేటిఎం బ్యాచ్ తీవ్రవత్తిళ్ల నేపథ్యంలో రాజోలు తీరప్రాంత పరిరక్ష సమితి ఆధ్వర్యంలో కేశవదాసుపాలెంతోపాటు తీరప్రాంత గ్రామాల్లో ఈ ఏడాది జులై 6న రెండు మండలాల్లో ఆందోళనలు కూడా నిర్వహించారు. ఎస్సీ, సిసిఎఫ్, ఆల్ క్యాస్ట్ సొసైటీ సహకార సంఘాలు ప్రతినిధులను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. తీరప్రాంత పరిరక్షణ సమితినాయకులు సఖినేటిపల్లి మండలంలో తీరప్రాంత గ్రామాలైన అంతర్వేది పల్లెపాలెం, అంతర్వేది కర, గొల్లపాలెం, తూర్పుపాలెం, కేశనపల్లి, కేశవదాసుపాలెం, చింతలమోరి, శంకరగుప్తం తదితర గ్రామాల్లో పర్యటించి తమ నిరసన తెలిపారు.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కన్నుపడితే ఎంతమంది అడ్డుపడినా, ఎన్నివేల కుటుంబాలు రోడ్డునపడినా పట్టించుకోడు. రాజోలు తీరంలోకూడా ప్రస్తుతం అదే జరుగుతోంది. దాదాపు 15వేల దళిత, మత్స్యకార కుటుంబాలు ఆధారపడిన 27వేల ఎకరాల భూములను కేవలం తమ స్వార్థంకోసం బలిపెట్టాలని చూస్తున్నారు. ప్రజలు చైతన్యవంతులైన జె-గ్యాంగ్ చర్యలను అడ్డుకోవడమే ప్రస్తుతం తీరప్రాంత గ్రామాలకు ఉన్న ఏకైకమార్గం.

### భూసేకరణకు నిర్ణయించిన తీరప్రాంత గ్రామాలు

1.అంతర్వేది 2.పల్లెపాలెం 3. అంతర్వేదికర. 4.కేశవదాసుపాలెం 5. చింతలమోరి. 6. శంకరగుప్తం. 7.పడమటిపాలెం. 8.కేశనపల్లి. 9.గొల్లపాలెం. 10. కరవాక. 11. గోగన్నమఠం.

# పాదయాత్ర భగ్నంచేసేందుకు అడుగడుగునా కుట్ర







- పాల్గొనేవారు ఐడి కార్డులు తీసుకోవాలన్న పోలీసులు
- పిసిసి చీఫ్ శైలజానాథ్, బిజెపినేత కన్నా సంఘీభావం
- రెండోరోజు విజయవంతంగా కొనసాగిన పాదయాత్ర

అమరావతి: అమరావతి రైతులు కలలోకి వచ్చిన జగన్ రెడ్డి జడుసుకుంటున్నారు. వారి పేరుచెబితేనే ఉలిక్కిపడుతున్నారు. అమరావతి రైతుల మహాపాద యాత్రలో పాల్గొనేవారికి ఐడెంటిటీ కార్డులు తప్పని సరి అంటూ మంగళవారం పోలీసులు సరికొత్త నిబంధన విధించారు. పాదయాత్రలో పాల్గొనే వారి పేర్లు తీసుకుని 600మందికి గుర్తింపు కార్డులు ఇస్తున్నారు. కార్డులు తీసుకునేందుకు కొందరు రైతులు నిరాకరించారు. పోలీసుల ఆంక్షల కోసమే ఐడీ కార్డులు ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా, డీజీపీ కార్యాలయం పేరుతో ఐడీ కార్డులు జారీ చేస్తున్నారు. అడుగడుగునా జె-గ్యాంగ్ ప్రతిబంధకాల నడుమ రెండో రోజు రాజధాని రైతుల మహాపాద యాత్ర విజయవంతగా కొనసాగింది. మంగళగిరి నుంచి దుగ్గిరాల వరకు దాదాపు 18 కిలోమీటర్ల మేర పాదయాత్ర విజయవంతంగా కొనసాగింది. మంగళగిరిలోని లక్ష్మీ నరసింహాస్వామి ఆలయం నుంచి ఆరంభమైన పాదయాత్ర... ద్వారకానగర్, రాజీవ్ సెంటర్, ఫ్లైఓవర్ , పెదవడ్లపూడి, రేంద్రపాడుల మీదుగా దుగ్గిరాల వరకు కొనసాగింది. మంగళవారం నాటి మహాపాద యాత్రలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మద్దతు ప్రకటించారు.

## 30వేలమందిని బలిచేయొద్దు:

### పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్



రైతుల మహాపాదయాత్రకు పీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్ మద్దతు ప్రకటించారు. మంగళగిరిలో రైతుల పాదయాత్రలో శైలజానాథ్ పాల్గొన్నారు. రైతులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలని, 3 రాజధానుల పేరిట 30 వేల మంది రైతులను బలి చేయవద్దని కోరారు. అమరావతిని రాజధానిగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అమరావతిపై సిఎం నియంతపోకడ

### బిజెపి సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ

రైతుల మహాపాదయాత్రకు బీజేపీ సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ సంఘీభావం తెలిపారు.మంగళగిరిలో కొనసాగుతున్న రైతుల మహాపాద యాత్రలో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. రాజధానిని మార్చడం ద్వారా సీఎం నియంతృత్వ ధోరణి చాటుకున్నారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల ప్రకటనతో జగన్.. చరిత్రహీనుడిగా నిలిచిపోతారని దుయ్యబట్టారు. సీఆర్డీఏ చట్టం మార్చవద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పినా జగన్మొండిగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

## అమరావతి ఉద్యమ అణచివేతకు

# జగన్‌రెడ్డి కుట్ర!

- భూముల కుంభకోణంపేరుతో అకస్మాత్తుగా అరెస్టులు
- హడావిడిగా రైతులను అదుపులోకి తీసుకున్న సిఐడి
- అరెస్టులో నిబంధనలు పాటించలేదన్న న్యాయమూర్తి
- రిమాండ్ తిరస్కరణ...41ఎ నోటీసులివ్వాలని ఆదేశం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

అమరావతి నుంచి అరసవిల్లి రాజధాని రైతుల మహా పాదయాత్ర ప్రారంభమై 24గంటలు గడవక ముందే ఉద్యమాన్ని అణగదొక్కేందుకు జగన్‌రెడ్డి సర్కారు కుట్రలు మొదలయ్యాయి. ఉద్యమాన్ని నీరుగార్చేందుకు జగన్‌రెడ్డి పన్నిన కుట్ర బెడిసికొట్టింది. రాజధాని భూముల కేసులో ఇద్దరిని సీఐడీ అధికారులు విజయవాడ అ.ని.శా కోర్టులో హాజరుపర్చగా తప్పుల తడక రిమాండ్ రిపోర్టును చూసిన జడ్జి నిందితుల రిమాండ్‌ను తిరస్కరించారు. కొల్లి శివరాం, గట్టెం వెంకటేశ్‌ను సీఐడీ అధికారులు జడ్జి ఎదుట హాజరు పర్చారు. ఇద్దరి రిమాండ్‌ను న్యాయస్థానం తిరస్కరించింది.సీఐడీ నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌లో కొన్ని సెక్షన్లు కేసుకు వర్తించవన్న జడ్జి...41ఏ సీఆర్‌పీసీ ప్రకారం నోటీసులు ఇచ్చి విచారించాలని ఆదేశించింది.

### 5గురు అరెస్టు... ఇద్దరే కోర్టులో హాజరు!

ఇదిలావుండగా రాజధాని భూముల్లో కుంభకోణమంటూ గతంలో తప్పుడుకేసు నమోదు చేసిన సిఐడి తప్పుల తడక అభియోగాలతో మొత్తం అయిదుగుర్ని అరెస్టుచేసి మంగళవారం వ్యూహాత్మకంగా ఇద్దరినీ మాత్రమే కోర్టుకు హాజరుపర్చింది. కొల్లి శివరాం, గట్టెం వెంకటేష్‌ల రిమాండ్‌ను విజయవాడ కోర్టు జడ్జి తిరస్కరించారు. చిక్కాల విజయసారథి, బడే ఆంజనేయులు, కొట్టి దొరబాబులను కూడా మంగళవారం ఉదయం సిఐడి అరెస్టు చేసినప్పటికీ కోర్టులో ప్రవేశపెట్టలేదు.(అయితేవీరిని విశాఖలో అరెస్టుచేసి విజయవాడ తీసుకొచ్చేసరికి ఆలస్యమైనందున హాజరుపర్చలేదని సిఐడి వర్గాలు చెబుతున్నాయి). మొత్తంగా 1100ఎకరాల అసైన్డ్ భూముల వ్యవహారంలో అక్రమాలు జరిగాయని, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా టీడీపీ నేత, మాజీ మంత్రి నారాయణను చేర్చింది. బంధువులు,పరిచయస్తుల పేరుతోనారాయణ బినామీ లావాదేవీలు నిర్వహించారని, వేర్వేరు సర్వే నంబర్లతో 89.8ఎకరాల భూమిని అక్రమంగా నారాయణ కొనుగోలు చేశారని ఆరోపించింది. నారాయణ, రామకృష్ణ హౌసింగ్ ప్రై.లి. మధ్య రూ.15కోట్ల లావాదేవీల జరిగాయంటూ పసలేని అభియోగాలతో చార్జిషీటు దాఖలు చేసింది.

# ఒక్క రాజధానికే కేంద్రం నిధులు

◆ సీఎం జగన్‌కు ఢిల్లీ ఝలక్! ◆ అజెండాలో స్పష్టం చేసిన కేంద్రం
◆ ఈనెల 27న కేంద్ర హోంశాఖ సమావేశం ◆ 3రాజధానులను ప్రస్తావించని కేంద్ర హోంశాఖ



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పరిష్కారం కాని విభజన సమస్యలపై కేంద్ర హోంశాఖ ఈనెల 27న కీలక సమావేశం నిర్వహించనుంది. విభజన చట్టం ప్రకారం రాజధానికి కేంద్ర సహకారంపై భేటీలో చర్చించనున్నారు. విభజన చట్టం షెడ్యూల్ 9, 10లోని ఆస్తుల పంపకాలపైనా భేటీలో చర్చించనున్నట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న ఆర్థిక పరమైన అంశాలూ చర్చకు రానున్నాయి. సమావేశంలో ఏ అంశాలు చర్చించాలన్న దానిపై కేంద్ర హోం శాఖ ఇరు రాష్ట్రాల అధికారులకు ఇప్పటికే సమాచారం అందించింది. కాగా ఒక్క రాజధానికే నిధులిస్తామని తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మూడు రాజధానుల పేరుతో నాటకమాడుతున్న జగన్ రెడ్డికి కేంద్ర తాజానిర్ణయంతో షాకిచ్చింది.

కేంద్ర హోంశాఖ అజెండాలో 3 రాజధానులపై ప్రస్తావించలేదు. కొత్త రాజధానికి నిధులు అని మాత్రమే పేర్కొంది. కొత్త రాజధాని ఏర్పాటుకు కేంద్ర సహకారం, విద్యాసంస్థల స్థాపన, రాజధాని నుంచి ర్యాపిడ్ రైల్ అనుసంధానంపై చర్చించాలని కేంద్ర హోంశాఖ అజెండాలో పొందుపరిచింది. కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్‌భల్లా నేతృత్వంలో జరిగే ఈ భేటీకి హాజరుకావాలని ఏపీ, తెలంగాణ ప్రధాన కార్యదర్శులతో పాటు రైల్వే బోర్డు ఛైర్మన్ సహా వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. కేంద్ర ఆర్థికశాఖతో పాటు విద్య, రైల్వే, పెట్రోలియం శాఖతో పాటు దాదాపు 9శాఖల అధికారులను భేటీకి ఆహ్వానించారు. ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సంబంధించి ఇప్పటికీ కొలిక్కి రాని పరిస్థితి నెలకొంది. దీనిపై కూడా చర్చించేందుకు అజెండాలో పొందుపర్చారు. వీటితో పాటు సింగరేణి కాలరీస్, ఏపీ హెవీ మిషనరీ ఇంజినీరింగ్‌కు సంబంధించిన రెండు సంస్థలపై, పన్ను ప్రోత్సాహకాలు, రెవెన్యూ లోటు భర్తీ, ఏపీలో వెనుకబడిన 7 జిల్లాలకు ఇవ్వాల్సిన గ్రాంటుపై చర్చ జరిగే అవకాశముంది.

### 27న సమావేశం

రాష్ట్ర విభజన అంశాలపై ఈనెల 27న కేంద్ర హోంశాఖ సమావేశం కానుంది. విభజన చట్టం ప్రకారం రాజధానికి కేంద్రం సహకారంపై సమావేశంలో చర్చించనున్నారు. కొత్త రాజధానికి నిధులు అని మాత్రమే కేంద్ర హోంశాఖ అజెండాలో తెలిపింది. మూడు రాజధానులపై అజెండాలో ప్రస్తావనే లేదు. పదే పదే మూడు రాజధానులని చెబుతున్న జగన్మోహన్ రెడ్డికి కేంద్రం షాకిచ్చిందనే చెప్పవచ్చు. గతంలో ఏపీ హైకోర్టు రాజధానిగా అమరావతే ఉంటుందని తీర్పు ఇచ్చినప్పటికీ.. ఈ నెలలో ప్రారంభం కాబోతున్న అసెంబ్లీ సమావేశాల్లో మూడు రాజధానులకు సంబంధించి బిల్లు పెడతామని చెబుతున్న సీఎం జగన్‌కు కేంద్రం షాకిచ్చింది.

# అమరావతి మున్సిపాలిటీపై జగన్ సర్కారుకు చుక్కెదురు

గ్రామసభల్లో కొనసాగుతున్న తీవ్ర వ్యతిరేకత

**అమరావతి:** అమరావతి రాజధానిని నాశనం చేసేందుకు జగన్‌రెడ్డి వేస్తున్న ఎత్తు గడలన్నీ ఒక్కొక్కటిగా ఫెయిలవుతున్నాయి. తాజాగా అమరావతి మున్సిపాలిటీ పేరుతో తెరలేపిన సరికొత్త జగన్నాటకానికి ఆయా గ్రామాల రైతులు గ్రామసభల్లో చెక్ పెట్టారు. అమరావతి పురపాలిక ఏర్పాటును ఒప్పుకునేది లేదని.. మరో మూడు గ్రామాలు తేల్చి చెప్పాయి. మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిని అభివృద్ధి చేయాల్సిందేనని అభిప్రాయ సేకరణలో స్పష్టం చేశాయి. 22 గ్రామాలతో అమరావతి మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలనే వైకాపా సర్కార్ ప్రయత్నాలకు రాజధాని గ్రామాల్లో అడుగడుగునా తిరస్కారమే ఎదురవుతోంది. అధికారులు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో సోమ వారం మూడు గ్రామాలు అమరావతి మున్సిపాల్టీ ఏర్పాటును వ్యతిరేకించగా... తాజాగా మరో మూడు గ్రామాలు వారితో జతకలిశాయి. బోరుపాలెంలో జరిగిన గ్రామసభలో అమరావతి మున్సిపాలిటీ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఊరంతా గళమెత్తింది. గ్రామసభలో అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. రాజధాని ప్రాంతం తో ఆటలాడొద్దని ఎన్నిసార్లు చెప్పాలంటూ నిలదీశా రు. చివరికి అధికారులు ఓటింగ్ నిర్వహిం చగా.... పురపాలిక కావాలని కేవలం ఇద్దరే కోరారు. మిగతా జనమంతా ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఇక దొండపాడు గ్రామస్థులు కూడా అమరావతి మున్సిపా లిటీ ఏర్పాటును ముక్తకంఠంతో తిరస్కరించారు. ప్రభుత్వ ప్రతిపాదనకు అనుకూలంగా ఒక్కరూ ఓటేయలేదు. సీఆర్డీఏ అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెంలోనూ గ్రామస్థులు మున్సిపాలిటీ ప్రతిపాదనను వ్యతిరేకించారు. అధికారులు నిర్వహిం చిన గ్రామసభలో... మున్సిపాలిటీ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నట్లు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

### తొలిరోజే కుట్ర భగ్నం

ఇదిలావుండగా అమరావతిని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనకు తొలి రోజే చుక్కెదురైంది. మొదటి రోజు గ్రామసభలు నిర్వహించిన మూడు రాజధాని గ్రామాల ప్రజలు అమరావతిని మున్సిపాలిటీగా వ్యతిరేకించారు. ప్రజా భిప్రాయ సేకరణ తొలిరోజు ప్రశాంతంగా జరిగింది. రాజధాని ప్రాంతంలోని 22 గ్రామ పంచాయతీలను కలిపి మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రకటిం చిన ప్రతిపాదనకు చుక్కెదురైంది. సోమవారం గ్రామ సభలు జరిగిన మూడు గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీ వంగా వ్యతిరేకించారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని 19, మంగళగిరి మండలంలోని 3 గ్రామ పంచాయతీలను విలీనం చేసి అమరావతి మున్సి పాలిటీని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. లింగాయపాలెం, ఉద్దండ రాయునిపాలెం,హరిశ్చంద్రపురం గ్రామస్థులు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేశారు. ఇందులో రాజధాని పరిధిలో ఉన్న లింగాయపాలెం, ఉద్దండ రాయునిపాలెం గ్రామస్థులు ఎందుకు వ్యతిరేకిస్తున్నా మో తెలుపుతూ 12 అంశాలతో కూడిన అభ్యంతరా లను ఇచ్చారు. రాజధాని పరిధిలోలేని హరిశ్చంద్ర పురం గ్రామస్థులు 4 అంశాలతో అభ్యంతరాలను అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వ ప్రతిపాదనను 78 మంది వ్యతిరేకిస్తూ చేతులెత్తారు.

# జాతీయం
NATIONAL NEWS




# 26 రకాల మందులపై నిషేధం

## 384 రకాల అత్యవసర మందుల జాబితా విడుదల

న్యూఢిల్లీ: అత్యవసర మందుల జాబితాలోని 26 రకాల మందులపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. వాటిలో ర్యాంటాక్, జింటాక్ ట్యాబ్లెట్లు కూడా ఉన్నాయి. ఈ ట్యాబ్లెట్లు వాడితే కేన్సర్ సోకుతుందనే అనుమానాలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వ్యక్తం చేసింది. అసిడిటీ, కడుపునొప్పి, గ్యాస్ వంటి జీర్ణ సంబంధ రుగ్మతలకు ఈ మందులను ఎక్కువగా వాడుతుంటారు. వాటితోపాటు మొత్తం 26 రకాల మందులను భారత మార్కెట్‌లో అమ్మకూడదని ఆదేశాలు జారీ చేసింది.

మొత్తం 384 రకాల మందులతో జాతీయ అత్యవసర మందుల జాబితాను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా మంగళవారం విడుదల చేశారు. ఇంతకు ముందు ఈ జాబితాలో ఉన్న 26 రకాల మందులను తొలగించింది. కొత్తగా 34రకాల మందులను ఆ జాబితాలో చేర్చింది. కాగా, జాతీయ అత్యవసర మందుల జాబితాలోని మందుల ధరలు తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇన్సులిన్ గ్లర్గైన్ వంటి మధుమేహ ఔషధాలు, డెలమనిడ్ వంటి టీబీ ఔషధాలు, ఐవర్‌మెక్టిన్ వంటి యాంటీపారసైట్ డ్రగ్స్‌ధరలు దిగిరానున్నాయి.

**నిషేధించిన మందులు:** ఎరిత్రోమైసిన్, కాప్రోమైసిన్, బ్లీచింగ్ పౌడర్, ఆల్టెప్లేస్, అటెనోలోల్, సెట్రిమైడ్, క్లోర్ఫెనిరమైన,డిలోక్సనైడ్,ఫ్యూరోయేట్, డిమెర్కాప్రోల్, ఇథినైల్ స్ట్రాడియోల్, ఇథినైల్ స్ట్రాడియోల్(ఎ) నోరెథిస్టెరాన్(బి), గాన్సిక్లోవిర్, కనామైసిన్, లామివుడిన్ (ఎ)ంనెవిరాపైన్(బి) స్టావుడిన్(సి), లెఫ్లునోమైడ్, మిథైల్డోపా, నికోటినామైడ్, పెగిలేటెడ్ ఇంటర్ఫెరాన్ ఆల్ఫా 2ఎ,పెగిలేటెడ్ ఇంటర్ఫెరాన్ ఆల్ఫా 2బి,పెంటమిడిన్, ప్రిలోకైన్(ఎ) లిగ్నోకైన్(బి) ప్రోకార్బజైన్,రాని టిడిన్, రిఫాబుటిన్,స్టావుడిన్(ఎ)లామివుడిన్(బి),సుక్రాల్‌ఫేట్, వైట్ పెట్రోలేటియం నిషేధిత జాబితాలో ఉన్నాయి.



# అటార్నీ జనరల్‌గా మరోసారి ముఖుల్ రోహత్గీ

### వచ్చే నెల 1 నుంచి బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ: సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని మరోసారి భారత అటార్నీ జనరల్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించింది. అక్టోబరు 1 నుంచి ఆయన రెండవసారి అటార్నీ జనరల్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాగా కూడా ఆయన పనిచేశారు. ప్రస్తుతం ఏజీ కేకే వేణుగోపాల్ ఐదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వ ఉన్నత న్యాయవాదిగా వ్యవహరించారు. ఆయనకు 90 ఏళ్లు. వయసు రీత్యా తనకు విరమణ ఇవ్వాలని కోరారు. సెప్టెంబరు 30 తర్వాత కొనసాగేందుకు ఆయన విముఖత వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వం రోహత్గీని నియమించింది.

2017లో రోహత్గీ స్థానంలో వేణుగోపాల్ ఏజీగా బాధ్యతలు చేపట్టారు. అప్పటికి ఆయన పదవీకాలం మూడేళ్లు మాత్రమే. అయితే, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరో రెండేళ్లు పొడిగించింది. కెకె వేణుగోపాల్ సెప్టెంబరు 30న పదవీ విరమణ చేయనున్నారు.

# బీహార్‌లో ఇద్దరు దుండగుల కాల్పుల బీభత్సం

### ఒకరి మృతి.. 11 మందికి గాయాలు

బెగుసరాయ్: బీహార్‌లోని బెగుసరాయ్‌లో మంగళవారం సాయంత్రం బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు సృష్టించిన కాల్పుల బీభత్సంలో ఒకరు మృతి చెందారు. 11 మంది గాయపడ్డారు. జాతీయ రహదారులు -28, 31లపై మొత్తం ఆరు ప్రాంతాల్లో వారు విచ్ లవిడిగా జనంపై కాల్పులు జరిపి పారిపోయారు. గాయపడిన వారిని నగరంలోని వివిధ ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. నిందితులను పట్టుకునేందుకు జిల్లా వ్యాప్తంగా నిఘా ఏర్పాటు చేసినట్లు బెగుసరాయ్ ఎస్పీ యోగేంద్ర కుమార్ చెప్పారు. కాల్పుల్లో మరణించిన వ్యక్తిని చందన్ కుమార్ అని గుర్తించారు.

# బెంగళూరు ఆక్రమణదారుల జాబితాలో బడాబాబులు

### లిస్టులో విప్రో, ప్రెస్టీజ్, ఇతర పెద్దలపేర్లు

బెంగళూరు: బెంగళూరులో ఆక్రమణల కూల్చివేత కార్యక్రమం గత వారంనుంచి కొనసాగుతోంది. బెంగళూరులోని దాదాపు 700 తుఫాను నీటి కాలువలను మూసివేసిన ఆక్రమణదారుల జాబితాలో హై-ప్రొఫైల్ బిల్డర్లు, డెవలపర్లు, టెక్ పార్కుల అధినేతలు ఉన్నారు. ఈ జాబితాలో విప్రో, ప్రెస్టీజ్, ఎకో స్పేస్, బాగ్మనే టెక్ పార్క్, కొలంబియా ఏషియా హాస్పిటల్, దివ్యశ్రీ విల్లాస్ ఉన్నాయి. హై ప్రొఫైల్ పేర్లతో ఆక్రమణల జాబితాను యాక్సెస్ చేసింది. కూల్చివేతలు జోరుగా సాగుతున్నప్పటికీ, బెహెమోత్ కంపెనీలను ఇంకా ముట్టుకోలేదని కూడా తెలుస్తోంది.

ఇటీవల వరదల నేపథ్యంలో సీరియస్‌గా తీసుకున్న మున్సిపల్ కార్పొరేషన్ కర్ణాటక బిజెపి ప్రభుత్వంపై అతిపెద్ద విమర్శకుడైన ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడికి చెందిన తూర్పు బెంగళూరులోని నలపాడ్ అకాడమీ ఆఫ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో కూల్చివేత కార్యక్రమం చేపట్టింది. ఈ విద్యాసంస్థ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ నలపాడ్‌కు చెందినది.బెంగళూరు తూర్పు ప్రాంతంలో నివాసితులు మంగళవారం ఇళ్లలో ఉండగా నాలుగు అంతస్తుల భవనం సరిహద్దు గోడ కూలింది. భవన యజమాని దినేష్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణాన్ని ప్రారంభించే ముందు "అవసరమైన అన్ని అనుమతులు" తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ చాలా కాలంగా ఉందని, ఈ విషయం తెలిసినా అధికారులు భవన నిర్మాణానికి అనుమతి ఇచ్చారని, నేను ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వచ్చి కాంపౌండ్ వాల్ కూల్చివేశారని తెలిపారు.






క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియలకు

## 100కు పైగా దేశాధినేతలు

**నేటి నుంచి భౌతికకాయం సందర్శనకు ప్రజలకు అనుమతి**



**లండన్:** క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియలకు 100 మందికి పైగా దేశాధినేతలు హాజరుకానున్నారు. రష్యా, బెలారస్, మయన్మార్ మినహా దేశంతో దౌత్య సంబంధాలు ఉన్న ప్రతి దేశానికి యుకె ఆహ్వానాలను పంపింది. లండన్‌లో వచ్చే సోమవారం జరిగే క్వీన్ ఎలిజబెత్ II అంత్యక్రియలకు 100 మందికి పైగా రాజులు, రాణులు, దేశాధినేతలు హాజరుకానున్నారు. అంత్యక్రియలకు ముందు అపూర్వమైన లాజిస్టికల్, దౌత్య కార్యకలాపాలు జరుగుతున్నాయి, ఇది సర్ విన్‌స్టన్ చర్చిల్ అంత్యక్రియల తర్వాత బ్రిటన్‌లో జరిగే అతిపెద్ద సమావేశాన్ని కానుంది. అంత్యక్రియలకు వేదిక అయిన వెస్ట్‌మిన్‌స్టర్ అబ్బేకి ప్రపంచ నాయకులు బస్సులో ప్రయాణించనున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌ను కారులో వేదిక వద్దకు వెళ్లేందుకు అనుమతిస్తారు. లండన్ నడిబొడ్డున ఉన్న చారిత్రాత్మక చర్చిలో వెస్ట్‌మిన్‌స్టర్ అబ్బే లో 2,000 మంది కూర్చునే సామర్థ్యం ఉంది. ఇక్కడే రాణి 1947లో ప్రిన్స్ ఫిలిప్‌ను వివాహం చేసుకుంది. అంత్యక్రియలకు ముందు వెస్ట్‌మిన్‌స్టర్ హాల్‌లో సెప్టెంబర్ 14 నుండి 19 వరకు రాణి అంత్యక్రియలు నిర్వహించే ప్రాంతంలో బ్రిటన్ ప్రజలను అనుమతిస్తారు.



థాయ్‌లాండ్ రాణి వేషమేసినందుకు

# రెండేళ్ల జైలు

**బ్యాంకాక్:** థాయ్ రాజవంశానికి చెందిన రాణిని అవమానించినందుకు కోర్టు ఒక మహిళా రాజకీయ కార్యకర్తకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఓ రోడ్ షో నిరసన కార్యక్రమంలో క్వీన్ సుతిదా వలె దుస్తులు ధరించి రాజకుటుంబాన్ని అపహాస్యం చేయడంతో శిక్ష విధించినట్లు నిరసనకారుల తరపు న్యాయవాది తెలిపారు. థాయిలాండ్‌లో రాజు, రాణి, వారి వారసులు, రాజ ప్రతినిధుల పరువు తీయడం, అవమానించడం నేరం. ఇటువంటి వారికి ప్రపంచంలోని అత్యంత కఠినమైన థాయ్ చట్టం “లెస్ మెజెస్టే” ప్రకారం 15 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుంది.

25 ఏళ్ల జతుర్‌పోర్న్ “న్యూ” సాయోయెంగ్, 2020లో బ్యాంకాక్ లోని ఓ రోడ్ షో నిరసన కార్యక్రమంలో ఉద్దేశపూర్వకంగా రాచరికాన్ని అపహాస్యం చేసినందుకు దోషిగా తేలిందని ఆమె న్యాయవాది క్రిసాదంగ్ నుచ్చరత్ తెలిపారు.

థాయ్ రాజవంశం అత్యంత శక్తివంతమైనది. అనేక అత్యున్నత అధికారులు ఈ వంశం వారు తరాల తరబడి అనుభవిస్తున్నారు. దీనితో రాచరికాన్ని సంస్కరించాలని థాయ్ ప్రజలు నిరసనకార్యక్రమాలు చేపడుతున్నారు. గత రెండేళ్లలో థాయ్ రాజవంశాన్ని అవమానించినట్లు అభియోగం మోపబడిన 210 మంది నిందితులలో సాయోయెంగ్ ఒకరని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. అయితే ఆ రికార్డుల వాస్తవికతపై రాయిటర్స్ స్వతంత్రంగా నిర్ధారించలేమని తెలిపింది. నిరసనలపై వ్యాఖ్యానించడానికి రాజవంశం అందుబాటులోకి రాలేదు. నవంబర్ 2020లో పాలక చక్రవర్తి కింగ్ మహా వజిరాలాంగ్‌కార్న్ నిరసనకారుల గురించి బ్రిటన్ ఛానెల్ 4వార్తా సంస్థ రిపోర్టర్లతో “మేము వారందరినీ ఒకేలా ప్రేమిస్తున్నాం” అని అన్నారు.

అక్టోబరు 2020లో నిరసనకారిణైన సాయోయెంగ్ ఓ అటెండర్ పట్టుకున్న గొడుగు కింద సంప్రదాయ రాజవంశ గులాబీ రంగు సిల్క్ దుస్తులు ధరించి నిరసనలో రెడ్ కార్పెట్‌పై నడిచారు. తర్వాత నిరసనకారులు అలానే నేలపై కూర్చున్నారు. కింగ్ వజిరాలాంగ్‌కార్న్ 2019లో తన అధికారిక పట్టాభిషేకానికి కొన్ని రోజుల ముందు మూడుసార్లు విడాకులు తీసుకున్న రాణిని ప్రతిబింబించేలా నిరసనకారులు ప్రదర్శన చేపట్టారు.

సాయోయెంగ్ పై మోపిన అన్ని అభియోగాలు అవాస్తవమని, ఆమె సాంప్రదాయ థాయ్ దుస్తులను సాధారణంగా ధరిస్తుందని ఆమె లాయర్ క్రిసాదంగ్ చెప్పారు.

“కానీ కోర్టు మాత్రం రాచరికాన్ని అవమానించి పరువు నష్టం కలిగించేలా ప్రదర్శన చేసినట్లు భావిస్తోందని అతను చెప్పాడు. లింగమార్పిడి చేసుకున్న తన క్లయింట్ తీర్పుపై హైకోర్టుకు అప్పీల్ చేస్తామని అన్నారు.

థాయిలాండ్ కోర్టులు సాధారణంగా చట్టపరమైన చర్యలను, కోర్టు తీర్పులను మీడియాకు వివరించవు. కావున శిక్ష నిర్ధారణ కోసం కోర్టును సంప్రదించలేకపోయామని క్రిసాదంగ్ చెప్పారు.

దశాబ్దాలుగా థాయిలాండ్ సాంప్రదాయ సంస్కృతి రాజవంశాన్ని అత్యున్నతంగా గౌరవిస్తోంది. 70 సంవత్సరాల పాటు పరిపాలించిన తన తండ్రి 2016 లో మరణించిన తర్వాత వజిరాలాంగ్‌కార్న్ సింహాసనాన్ని అధిష్టించాడు. 2020 సంవత్సరంలో ప్రభుత్వంలో సైనిక జోక్యం చేసుకున్నారని 70 ఏళ్ల రాజు వజిరాలాంగ్‌కార్న్ పై రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి.

2006, 2014లో రాజవంశం అధికారాన్ని చేజిక్కించుకునేందుకు సైన్యంతో పదేపదే తిరుగుబాట్లు చేయించిందని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. కింగ్ వజిరాలాంగ్‌కార్న్ సింహాసనాన్ని అధిష్టించిన తర్వాత ఆయన అనేక కొత్త అధికారాలను చేజిక్కించుకున్నారని నిరసనకారులు విమర్శించారు. అధికారిక రాయల్ గెజిట్ విడుదల చేసి విస్తారమైన సంపద, రెండు ఆర్మీ యూనిట్‌లపై ప్రత్యక్ష నియంత్రణ చెలాయిస్తున్నారని కూడా ఆరోపించారు. కానీ ఈ విమర్శలపై రాజభవనం స్పందించలేదు.

# రాజధాని రైతులపై జగన్‌రెడ్డి ఉక్కుపాదం

- ప్రశ్నించిన వారిని హింసించడమే సీఐడీ అజెండానా?
- జగన్ హయాంలో అండమాన్ జైలులా సీఐడీ కార్యాలయం
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

అమరావతి: జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని సీఐడీ కార్యాలయాలు అండమాన్ జైళ్లల్లా మారాయని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధానిగా అమరావతిని కొనసాగించాలన్న డిమాండ్‌తో వెయ్యి రోజులుగా అకుంఠిత దీక్షతో ఉద్యమిస్తున్న రైతులు, మహిళలను ప్రభుత్వం చాలా చులకనగా చూస్తోందని మండిపడ్డారు. అమరావతి నుంచి అరసవిల్లి వరకు రైతులు, మహిళల మహా పాదయాత్ర సఫలీకృతం కావాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజారుతోందన్నారు. ప్రజల్లో పెరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేకత ముఖ్యమంత్రిలో అసహనాన్ని పెంచుతోందని చెప్పారు. ప్రజల పక్షాన నిలబడే నాయకుల గొంతు నొక్కాలని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని వ్యవస్థల్ని ఉపయోగించి ప్రజాపక్షాన నిలబడేవారిని ఇబ్బందుల పాలు చేస్తున్నరన్నారు.

## పోలీసు వ్యవస్థ దుర్వినియోగం

కక్ష సాధింపు ధోరణులు ఈ మూడున్నరేళ్లల్లో జరిగినవాటిని మించి ఈ మధ్య కాలంలో జరుగుతున్నట్లు తెలిపారు. కక్ష సాధింపులకు పాల్పడుతూ పోలీసు వ్యవస్థని దుర్వినియోగం చేస్తున్నారని మండి పడ్డారు. ఇటీవల పోలీసు వ్యవస్థ చాలా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పబ్లిక్ డొమైన్‌లో ఎవరు ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, ప్రజల పక్షాన నిలబడి గట్టిగా మాట్లాడినా వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నట్లు తెలిపారు. గతంలో అరెస్టులు మాత్రమే చేసేవారని, ప్రస్తుతం అరెస్టులు చేసి భౌతిక దాడులకు దిగుతున్నారని చెప్పారు.

సీఐడీ కార్యాలయంలో భౌతిక దాడులు అధికమయినట్లు తెలిపారు. వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణరాజు మొదలుకొని టీడీపీ నాయకుడు వెంగళరావు వరకు ఇదేపంథా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.కేసులకు భయపడడం లేదని భౌతిక దాడులకు తెగబడుతున్నారని, కొట్టి నోరు మూయించాలనే ప్రయత్నాలు అధికమయ్యాయని చెప్పారు. ఎంత హింసించినా పసుపు సైనికులెవరూ వెనక్కి తగ్గేప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గోరంట్ల మాధవ్ డర్టీ వీడియోపై నారా లోకేష్, చింతకాయల విజయ్‌పై ఎందుకు కేసులు పెడతారో చెప్పాలని ప్రశ్నించారు. టీడీపీ,ఇతర పార్టీ మహిళలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి రాష్ట్ర డీజీపీ, పోలీసుశాఖకు ఫిర్యాదు ఇస్తే ఇప్పటి వరకు చర్యలు లేవన్నారు.



## గోరంట్ల మాధవ్‌ను విచారించలేదు

డర్టీ పిక్చర్ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను విచారించిన దాఖలాలు లేవని పట్టాభిరామ్ చెప్పారు. అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాస్‌లు అచ్చోసిన ఆంబోతుల్లా వ్యవహరిస్తుంటే టీడీపీ అడ్డుకోవడం తప్పా అని అడిగారు. వైసీపీ హయాంలో మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరించడం షరా మామూలైందన్నారు. కేసులు పెట్టి సీఐడీ కార్యాలయానికి తీసుకెళ్లి హింసించే కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. స్వాతంత్రోద్యమంలో బ్రిటీష్ పాలకులు గట్టిగా ఉద్యమించేవారిని అండమాన్ జైలుకు తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేసేవారని చెప్పారు. నేడు వైసీపీ ప్రభుత్వ హయాంలో కూడా అదే విధంగా సీఐడీ కార్యాలయం ఒక అండమాన్ సెల్యూలార్ జైలులా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ఎవరు గట్టిగా నిలదీస్తున్నారో, ఎవరైతే ప్రజల పక్షాన గట్టిగా పోరాడుతున్నారో వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రకంగా వారిని అదుపులోకి తీసుకొని సీఐడీ కార్యాలయానికి తీసుకెళ్లి భౌతికదాడి చేసి హింసిస్తున్నారని చెప్పారు. సీఐడీ విభాగానికి ఇదే అజెండాగా పేర్కొన్నారు. మమ్మల్ని కూడా అరెస్టు చేసి సీఐడీ కార్యాలయాలకు తీసుకెళ్లొచ్చు, మాపై కూడా భౌతికంగా దాడులు చేయొచ్చుకానీ వాటివల్ల ఒరిగేదేమీ లేదన్నారు. కుట్రలు పన్ని మా నాయకులపై దాడులు చేసినా ఎవరూ నోరు మూసుకొని కూర్చొనే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ఎవరూ వెనకడుగు వేసేదిలేదని పోలీసులకు, సీఐడీ డిపార్టుమెంటుకు స్పష్టం చేశారు.

## ప్రజల పక్షాన పోరాడేవారి జాబితా సిద్ధం

ఎవరైతే ప్రజల పక్షాన గట్టిగా పోరాడుతున్నారో వారిని జగన్‌రెడ్డి మూడు కేటగిరీలుగా విభజించారని, వారిలో ఒక కేటగిరీ వారిని అంతమొందిస్తారని, మరో కేటగిరీ వారిపై తప్పుడు కేసులు పెట్టి భౌతికంగా హింసిస్తారని, చివరి కేటగిరీ వారిని కేసులతో హింసిస్తారని మీ పార్టీ ఎంపీ రఘురామకృష్ణ రాజు మీడియా సమావేశంలో చెప్పినట్లు వివరించారు. సీఐడీ దీనిపై దర్యాప్తు చేయరా అని అడిగారు. అధికార పార్టీకి కొమ్ముకాయడం తప్ప వారికి వేరే పనేమీ లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ నాయకుల ప్రాణాలంటే పోలీసులకు విలువే లేదన్నారు. జగన్ రెడ్డి తయారు చేసిన జాబితా పోలీసు అధికారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆ జాబితాలో పట్టాభిరామ్, చింతకాయల విజయ్, నాదెండ్ల బ్రహ్మం, బండారు వంశీకృష్ణ, బొబ్బూరి వెంగళరావు...తదితరులు అనేక మంది తమ పార్టీ నేతల పేర్లు ఉన్నట్లు వెల్లడైందన్నారు. దీనిపై పోలీసులు ఏం చర్యలు తీసుకోరా అని ప్రశ్నించారు. ఇలా జాబితాలు విడుదల చేస్తే తామేమీ భయపడం అని చెప్పారు. ప్రాణాలకు తెగించి పోరాడుతామని, వెనకడుగు వేసేదిలేదని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు చిల్లర పైసలకు అమ్ముడుపోయే వ్యక్తులు కాదని, ధైర్యంగా నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## గోరంట్ల డర్టీ వీడియోపై రిపోర్టును అడిషనల్ డీజీపీ ఎందుకు బయటపెట్టలేదు?

సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపాల్సిన గోరంట్ల మాధవ్ డర్టీ వీడియోను పంపలేదని చెప్పారు. తాముల్యాబ్‌కు పంపి పరీక్షలు చేయిస్తే, అందులో ఎటువంటి ఎడిటింగ్ జరగలేదని రిపోర్టులు వచ్చినట్లు తెలిపారు. ఏ ఆధారంతో ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని చెప్పగలరని అడిగారు. ఇది తెలుగుదేశం కుట్ర అని ఎలా చెబుతారన్నారు. పోలీస్‌శాఖకు అందిన మెయిల్ రిపోర్టును అడిషనల్ డీజీపీ ఆ రోజు ప్రెస్‌మీట్‌లో ఎందుకు బట్టబయలు చేయలేదని అడిగారు. తమకు అందిన రిపోర్టును పబ్లిక్ డొమైన్‌లోకి ధైర్యంగా రిలీజ్ చేశామని, ఆ నివేదికలో చాలా స్పష్టంగా ఆ వీడియో ఎడిటింగ్ జరగలేదని ఉన్నట్లు వివరించారు. చట్టవిరుద్ధంగా మీరు చేసే పనులన్నిటిని ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని, వెనక్కి తగ్గేదే లేదని చెప్పారు.

## పోలీసులు ఆత్మపరిశీలన చేసుకోవాలి

యూనిఫారం ఎందుకు వేసుకున్నాం, ఎలాంటి పనులు చేస్తున్నాం అని పోలీసులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. పోలీసులు ఇలాంటి పనులు చేస్తే ప్రజల్లో గౌరవం తగ్గుతుందే తప్ప పెరగదని చెప్పారు. వైసీపీ సోషల్ మీడియాలో వర్రా రవీందర్ రెడ్డి అనే వ్యక్తి తన గౌరవానికి భంగం కలిగేలా ఒక అసభ్యకరమైన వీడియో మార్ఫింగ్ చేసి తయారుచేసినట్లు తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోరా? అని అడిగారు. గౌరవ ప్రతిష్ఠలు ఒక్క వైసీపీ వారికేనా? తమకు ఉండవా? అని ప్రశ్నించారు. ఇటువంటి పోలీసుల చర్యల వల్ల తమలో పట్టుదల పెరుగుతుందే తప్ప తరగదని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు.

# మహాపాదయాత్రకు స్పందన చూసి మళ్లీ రాజకీయ కుట్ర

## అమరావతి అసైన్డ్ భూముల పేరుతో అక్రమ అరెస్టులు - టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

అమరావతి: అమరావతి రైతుల పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి వస్తున్న అద్భుత స్పందన చూసి వైసీపీ ప్రభుత్వం దుష్ప్రచారానికి మళ్లీ తెరతీసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. 2014లో ప్రభుత్వ నిర్ణయాలపైన, 2020లో నమోదు చేసిన కేసులపైన కోర్టులు స్టే ఇచ్చినట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, ఇప్పుడు ఆ కేసుల్లో మరికొంత మందిని అరెస్టు చేసి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జగన్ సర్కారు చేస్తోందన్నారు. అమరావతి నిర్మాణం, ల్యాండ్ పూలింగ్ విధానం పై విషం చిమ్మడం వైసీపీ ప్రధాన అజెండాగా పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా 33 వేల ఎకరాలు సేకరించడంపై అసత్య ప్రచారం చేస్తూనే ఉందన్నారు. ముందుగా ఇన్ సైడర్ ట్రేడింగ్ అని చేసిన ఆరోపణలను హైకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. అనంతరం వేల ఎకరాల అసైన్డ్ భూములు చేతులు మారాయని, వేల కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానిని నిజం అని నమ్మించడానికి రెండేళ్ల క్రితమే



(27.02.2020) అక్రమ కేసులు పెట్టించేందుకు ఒక వైసీపీ సానుభూతి పరుడితో తప్పుడు ఫిర్యాదు చేయించినట్లు వివరించారు. ఈ కేసుపై కోర్టుకు వెళ్లిన కొందరికి స్టే ఆర్డర్ ద్వారా ఊరట లభించిందన్నారు. ఆ తరువాత రెండు ఏళ్ల నుంచి ఈ కేసుపై ఏం విచారణ జరిగిందో కూడా తెలియదని పేర్కొన్నారు. ప్రభుత్వం, విచారణ అధికారులు కూడా దీనిపై మౌనంగానే ఉండిపోయినట్లు తెలిపారు.

### పాదయాత్ర సందర్భంగా పాత కేసుల్లో అరెస్టులు

అమరావతి పాదయాత్ర సందర్భంగా పాత కేసులో ఉన్న కొందరిని ఉద్దేశ్య పూర్వకంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. అమరావతి రైతులకు వివిధ వర్గాల నుంచి వస్తున్న మద్దతును నీరుగార్చడం కోసమే ఈ ప్రయత్నాలన్నీ అని తెలిపారు. అప్పటి ల్యాండ్ పూలింగ్‌లో పురపాలక శాఖా మంత్రిగా కీలక పాత్ర వహించిన నారాయణను లక్ష్యం చేసుకుని ఈ అరెస్టులతో కొత్త ప్రచారానికి తెర తీశారన్నారు. తన విద్యా సంస్థల అవసరాల కోసం రామకృష్ణా హౌసింగ్ లిమిటెడ్‌కు నారాయణ కొంత మొత్తం చెల్లించినట్లు తెలిపారు. అధికారికంగా, నిబంధనల ప్రకారం ఈ చెల్లింపులు జరిగాయన్నారు. ఈ వివరాలు ఐటీశాఖతో పాటు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లో కూడా నమోదు అయినట్లు వివరించారు. అయితే,ఆ లావాదేవీలకు రాజధాని భూ వ్యవహారాలకు ముడివేసి అక్రమాలు అంటూ బోడ గుండుకు మోకాలికీ ముడివేసి అక్రమ కేసు పెట్టారని ధ్వజమెత్తారు. అక్రమంగా తమ భూమిని తీసుకున్నారని గాని, తమకు నష్టం కలిగిందని గాని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదన్నారు. బలహీ న వర్గాలకు లబ్ది చేకూర్చాలనే ఉద్దశంతో సంబంధిత శాఖల అభిప్రాయాలు కూడా తీసుకుని ఇచ్చిన జీవో నెంబర్ 41కు వక్రభాష్యాలు చెపుతూ రాజధాని నిర్మాణానికి అడుగడుగునా అడ్డుపడుతున్నట్లు తెలిపారు.

### ప్రభుత్వ అధికారి అభిప్రాయం మాత్రమే రాయాలి

ఒక ప్రభుత్వ ఉన్నతాధికారి తన అభిప్రాయాలను ఫైల్‌పై రాయాలని, పోలీసుల ఒత్తిడితో ఇచ్చిన స్టేట్మెంట్ చట్టం ముందు నిలబడదని తెలుసుకోవాలని హితవు పలికారు. మీపై వచ్చిన క్విడ్ ప్రో కో ఆరోపణలకు ఈ రోజుకూ మీ నుంచి సమాధానం లేదన్నారు. భూమి పుత్ర బ్రహ్మానందరెడ్డి అనే వ్యక్తి మీ పార్టీకి చెందిన వ్యక్తి అని, మొత్తం వ్యవహారం నడిపించిన వ్యక్తి అతనేనని పోలీస్ రిపోర్టులో ఉన్నా, అతనిని ఎందుకు అరెస్టు చెయ్యలేదని ప్రశ్నించారు. అమరావతిని దెబ్బతీయడానికి మీరు చేసే కుట్రలు, కుతంత్రాలు ఫలించవని అచ్చెన్న స్పష్టం చేశారు.

### ఇడుపులపాయలో కాజేసిన భూములపై విచారణకు సిద్ధమా?

ఇడుపలపాయలో ఏళ్ల తరబడి 700 ఎకరాల అసైన్డ్ భూమి జగన్ రెడ్డి కుటుంబం స్వాధీనంలో ఉన్న చరిత్రను గుర్తుకు తెచ్చుకోండన్నారు. రాజధాని అసైన్డ్ భూములు, ఇడుపులపాయలో కాజేసిన అసైన్డ్ భూములపైనా జ్యుడీషియల్ విచారణ జరిపే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా రిజిస్ట్రేషన్ కు ముందు ఒక వేళ ఎవరైనా అసైన్డ్ భూములు కొనుగోలు చేసినా వారి పేరుతో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చెయ్యలేదన్నారు. అసైన్మెంట్ దారుల అయిన దళితుల, బడుగుల పేరుతోనే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. అసైన్మెంట్ భూములకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించమని రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల పేదలు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలను అభ్యర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ న్యాయమైన కోరికను గౌరవించి చంద్రబాబు ప్రభుత్వం 2015లో జీవో నెంబర్ 1, 2016లో జీవో నెంబర్ 41 విడుదల చేసినట్లు తెలిపారు. 2019లో ఏపీ అసైన్మెంట్ యాక్ట్ 1977కు సవరణలు చేసి రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించినట్లు పేర్కొన్నారు. గతంలో కొందరు అధికారుల చేత తప్పుడు పనులు చేయించి జైళ్ల పాలు చేశారని, ఇప్పుడు మరికొందరు అధికారులను బెదిరించి తప్పుడు నివేదికలు ఇప్పిస్తున్నారన్నారు.

# అధికారపార్టీపై దూకుడు కొనసాగించండి!

## సభ్యత్వ నమోదు, బాదుడే బాదుడు పనితీరు భేష్ ♦ వినుకొండ మాజీ ఎమ్మెల్యే జివికి చంద్రబాబు ప్రశంస



అమరావతి: సభ్యత్వ నమోదులో వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో 4వ స్థాయిలో ఉండటంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులును అభినందించారు. నియోజకవర్గ సమీక్షల్లో భాగంగా తాడేపల్లిలోని చంద్రబాబు నివాసంలో జివి ఆంజనేయులు అధినేతతో ముఖాముఖి బేటీ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ సభ్య త్వనమోదు, బాదుడే బాదుడుపై మంచి పనితీరును కనబరుస్తున్నారని ప్రశంసించారు. అదేవిధంగా అధి కారపార్టీ అవినీతిపై పోరాటంలో దూకుడు కొనసాగిం చాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నిక లను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విను కొండ జడ్‌పిటిసి స్థానాన్ని గెలిపించ డంపై కూడా చంద్రబాబునాయుడు జివి ని అభినందించారు. కేవలం వినుకొండలో మాత్రమే కాకుండా నర్సరావుపేట పార్లమెంటు నియోజకవర్గం మొత్తంలో ఇదే పనితీరు కొనసాగించాలని సూచించారు.

### పాదయాత్రను దండయాత్ర అనడం

# ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనం

◆అమరావతి రైతులు తుపాకులు, కత్తులు చేతపట్టలేదు ◆ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలి

◆ 3 రాజధానుల ఫార్ములా దక్షిణాఫ్రికాలో ఫెయిల్ ◆ రాజధాని నగరమే అభివృద్ధి చెందుతుందనడం అవాస్తవం

◆ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**అమరావతి:** శాంతియుతంగా మహాపాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులను దండయాత్ర చేస్తున్నారని అనడం ఫ్యాక్షనిస్టు మనస్తత్వానికి నిదర్శనమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి రైతులు కత్తులు, తుపాకులు చేతపట్టుకొని రావడంలేదన్నారు. ఉత్తరాంధ్ర సంస్కృతిని నాశనం చేస్తున్న వారిని ఎదుర్కోకుండ శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న వారిని ఇబ్బంది పెట్టడం మంచిది కాదని హితవు పలికారు. జనాన్ని రెచ్చగొట్టి అశాంతి సృష్టించి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని వైసీపీ నేతలకు సలహా ఇచ్చారు. అమరావతి రైతులు రాజధాని కోసం అనేక త్యాగాలు చేసినట్లు తెలిపారు. 5 కోట్ల మంది ఆంధ్రుల కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా 33 వేల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చినట్లు గుర్తు చేశారు. అలాంటివారు నేడు తమకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయండని దండం పెడుతూ పాదయాత్ర చేస్తుంటే రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద రావు, మరికొందరు ఇది పాదయాత్ర కాదు దండయాత్ర అంటున్నారని, ఇది దండయాత్ర ఎలా అవుతుందో చెప్పాలని అడిగారు. సౌత్ ఆఫ్రికా లో విఫలమైన మూడు రాజధానుల పార్ములాను తీసుకోవడం అవివేకం అన్నారు. ఆ మూడు రాజధానుల్లో అభివృద్ధి లేదని చెప్పారు. సౌత్ ఆఫ్రికాలో జోహన్ బర్గ్ మాత్రమే అభివృద్ధి చెందినట్లు తెలిపారు. మూడు రాజధానుల వల్ల ఉపయోగం లేదని, ఒక్క రాజధాని చేయాలని సౌత్ ఆఫ్రికా ప్రభుత్వమే నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలో చేసిన ఏకైక మూడు రాజధానుల ప్రయోగం విఫలమైందన్నారు.

## రాజధాని నగరం అభివృద్ధి చెందుతుందనుకోవడం అవాస్తవం

రాజధానిగా ఉండే నగరమే అభివృద్ధి చెందుతుందనడం అవాస్తవం అని చెప్పారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ అలానే ఉందని, చికాగో, న్యూయార్క్‌లు రాజధానులు కాకపోయినప్పటికీ అక్కడే అభివృద్ధి కనబడుతోందని వివరించారు. రాజధానిగా ఉన్నంత మాత్రాన ఆ నగరం అభివృద్ధి చెందదని, యునైటెడ్ కింగ్‌డమ్ రాజధాని లండన్ అయినప్పటికీ పారిశ్రామిక విప్లవం వచ్చి మాంచెస్టర్ అభివృద్ధి చెందినట్లు తెలిపారు. శాసనరాజధాని అనేది సరైన ఆలోచన కాదన్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో, బాంబేలో శాసనసభ సమావేశాలు నిర్వహిస్తారని, అలా నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఖర్చు అవుతోందని, దాని వల్ల ప్రయోజనం లేదని, అందుకే ప్రస్తుతం నాగ్‌పూర్‌లో సమావేశాలు నిర్వహించకూడదని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

## అమరావతినే సమర్థిస్తున్న అన్ని పార్టీలు

అమరావతి రాజధానిగా బీజేపీ,కాంగ్రెస్, జనసేన, సీపీఎం, సీపీఐ, ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు కావాలంటున్నట్లు పేర్కొన్నారు. గతంలో వైసీపీ కూడా అమరావతే రాజధాని అని అసెంబ్లీలో కుండ బద్దలు కొట్టి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మూడు రాజధానులు అంటే పెట్టుబడిపెట్టేందుకు ఎవరు ముందు కొస్తారు అని ప్రశ్నించారు. హైదరా బాద్ రాజధానిగా ఉన్నప్పుడు ఇతర ప్రాంతాల్లో అభి వృద్ధి లేదనడం అవాస్తవం అన్నారు. విశాఖపట్నం, వరంగల్‌లు అభివృద్ధి చెందినట్లు తెలిపారు. విశాఖలో ఉత్పత్తి రంగం అభివృద్ధి చెందడానికి ఓడరేవు కావా లని, ఆ పరిస్థితులు అక్కడ ఉన్నాయని చెప్పారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మౌళిక సదుపాయా లు, పెద్ద పెద్ద కంపెనీలు కావాలన్నారు. విశాఖలో సామాజిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల ఐటీ ఇండస్ట్రీస్ రాలేదని తెలిపారు. కానీ, పెంటె క్స్‌లో 60వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నట్లు చెప్పా రు. బి.హెచ్.ఈ.ఎల్, హిందుస్థాన్ షిప్ యార్డు, హిందుస్థాన్ జింక్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొ రేషన్, రిఫైనరీస్, ఫార్మా సెక్టార్‌లు విశాఖలో ఉన్నట్లు వివరించారు. నెల్లూరు జిల్లాలోని శ్రీసీటీ ఫాక్స్ కాన్‌లో 30 వేల మంది పనిచేస్తున్నట్లు తెలిపారు.

## లంచం ఆరోపణలు రుజువు కావడంతో బొత్స రాజీనామా

రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు వైఎస్, బొత్సలు విశాఖకు వోక్స్ వాగన్‌ను తీసుకురావాలని ప్రయత్నించారని, కంపెనీవారు 11 కోట్లు లంచం కూడా ఇచ్చారని, అది రుజువై బొత్స సత్యనారాయణ రాజీనామా చేసినట్లు చెప్పారు. తమ ఉద్యోగుల రిక్రియేషన్‌కు ఒక పబ్ లేదు, ఒక క్లబ్ లేదు అని వారు నిరాకరించినట్లు తెలిపారు. బెంగళూరు ఎయిర్ పోర్టు అనంతపురంకు దగ్గరని, పైగా అనంతపురం హైవే పక్కన ఉందని, అక్కడ ఐటీ ఇండస్ట్రీస్‌ని అభివృద్ధి చేయాలని, అమరావతిని హెల్త్, ఎడ్యుకేషన్, హబ్‌గా అభివృద్ధి చేయాలని చెప్పారు.అందుకే ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎయిమ్స్ఆస్పత్రి, ఎస్.ఆర్.ఎం.యూనివర్సిటీ, విట్ లాంటి సంస్థలు తెచ్చారని గుర్తుచేశారు. దాదాపు 125జాతీయ సంస్థలకు భూ కేటాయింపులు కూడా చేసినట్లు తెలిపారు. విశాఖ,ఉత్తరాంధ్ర అభివృద్ధి,రాష్ట్రప్రజలందరికీ అందుబాటులో రాష్ట్ర నడిబొడ్డున ఉన్నఅమరావతి అభివృద్ధి, రాయలసీమ,అనంతపురం జిల్లాల అభివృద్ధి, నెల్లూరులోని శ్రీసిటీ ప్రాంత అభివృద్ధినిమరచి,త్యాగాలు చేసి, మోసపోయి పాదయాత్ర చేస్తున్న రైతులను ఇబ్బందుల పాలు చేయడం సరికాదని హితవు పలికారు.

## చరిత్రలో నిలిచిపోయే త్యాగం చేసిన అమరావతి రైతులు

అమరావతి రైతులు చరిత్రలో నిలిచిపోయే త్యాగం చేశారని చెప్పారు. విశాఖను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని, పోర్టు ప్రతిపదికగా పరిశ్రమలు అక్కడికి రావడానికి ప్రయత్నించాలని అన్నారు. విశాఖను ఇప్పటికే విజయసాయి రెడ్డి బృందం ఆక్రమించుకుని అక్కడ సంస్కృతిని నాశనం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ధర్మాన కృష్ణదాస్ లాంటి వారు ఉత్త రాంధ్రను తమ కబంధ హస్తాలలో పెట్టుకుని వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా వారిని ఎదుర్కోకుండా శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న వారిని ఇబ్బంది పెట్టడం సరికాదని చెప్పారు. అమరావతిలో మరో రూ.2000 కోట్లు ఖర్చు చేస్తే పూర్తిస్థాయిలో పరిపాలన అందుబాటులోకి వస్తుందన్నారు. అనంత పురం నుంచి అమరావతి రావడానికి 12 గంటల సమయం పడుతుందని, ఇక్కడ నుంచి విశాఖ వెళ్లాడానికి మరో ఆరేదు గంటలు పడుతుందని తెలిపారు. ఇది చాలా అన్యాయం అన్నారు. రాష్ట్రం నడిబొడ్డున ఉండే రాజధానిని కూల్చాలనుకోవడం దుర్మార్గ చర్యగా ఆయన పేర్కొన్నారు. అమరావతిని అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆస్తి పోగై 175 నియోజకవర్గాల అభివృద్ధికి ఉపయోగపడు తుందని చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# నీచ సంస్కృతికి తెరలేపిన వైసీపీ

## జగన్ ఊర కుక్కల్ని వెలివేయాలి

## మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



**అమరావతి:** ప్రజావేదికను కూల్చారు, కేసులు పెట్టించారు, వ్యవస్థల్ని నాశనం చేశారు, పరిశ్రమల్ని రానివ్వకుండా చేశారు, రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారు, నీచ సంస్కృతికి తెరలేపారని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి పెంచిపోషించిన పిచ్చి కుక్కలు, ఊర కుక్కలు నోట కొచ్చినట్లు మొరుగుతున్నాయని, వాటిని సమాజం నుంచి వెలివేయాలని పిలుపు ఇచ్చారు. వాటిలో నీతి, జాతి లేని ఊరకుక్క ఒకటి కొడాలి నాని అని తెలిపారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న ఖర్మ అన్నారు.

### వ్యవస్థల్ని నాశనం చేసిన జగన్‌రెడ్డి

జగన్ రెడ్డి వ్యవస్థలన్నింటిని నాశనం చేశాడని, ఆర్థిక పరిస్థితిని కుప్ప కూల్చాడని మండిపడ్డారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టించడం జగన్‌రెడ్డి నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు కుటుంబంలోని రాజకీయాలతో సంబంధంలేని మహిళలు గురించి మాట్లాడించి జగన్‌రెడ్డి సైకోలా పైశాచిక ఆనందం పొందుతున్నాడని ధ్వజమెత్తారు. కొడాలి నాని, గోరంట్ల మాధవ్, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, జోగి రమేష్, పోతుల సునీత ఎవరు మాట్లాడినా మూలం జగన్‌రెడ్డేనని తెలిపారు. జగన్‌రెడ్డితో పాటు అతని కుటుంబ సభ్యులు అక్రమాలకు పాల్పడి ఈడీ, సీబీఐ కేసులలో ఇరుక్కున్నట్లు తెలిపారు. అదే రీతిలో ఎదుటివారి కుటుంబాన్ని తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏం ఉద్ధరించడానికి జగన్‌పదేపదే ఢిల్లీవెళుతున్నాడు?

జగన్‌రెడ్డి పదేపదే ఢిల్లీకి ఏం ఉద్ధరించడానికి వెళుతున్నారని ప్రశ్నించారు. వివేకా హత్యకు సంబంధించి సుపారీ ఎవరిచ్చారు అని అడిగారు. ఆ సమయంలో ఎవరి నుంచి ఎవరికి ఫోన్లు వెళ్లాయి, ఎవరి పాత్ర ఎంత ఉందో సీబీఐ తేల్చిందని చెప్పారు. ఢిల్లీ వెళ్లి కాళ్ళు, గడ్డం ఎందుకు పట్టుకుంటున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. అవన్నీ బయటపడినప్పుడు ప్రజలకి సమాధానం చెప్తారా లేక హిట్లర్ లా ప్రవర్తిస్తారా అనేది కాలమే సమాధానం చెపుతుందన్నారు. సొంత తల్లిని, చెల్లిని రోడ్డున వేసిన జగన్ రెడ్డికి తల్లి లాంటి భువనేశ్వరిని విమర్శించడం పెద్ద లెక్కం కాదని పేర్కొన్నారు.

### తమ పార్టీ వారి నుంచే కొడాలి నానికి పొంచి ఉన్న ప్రమాదం

మంత్రి పదవి నుంచి తొలగించిన వర్గం నుంచే కొడాలి నానికి ప్రమాదం పొంచి ఉందని ప్రచారం జరుగుతోందని చెప్పారు. ఎవరు ఏ విధంగా ప్రవర్తించినా, ఎన్ని అక్రమాలకు పాల్పడినా టీడీపీ ఎప్పుడూ ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరిస్తుందన్నారు.

### టీడీపీ కార్యకర్తలు ఒరిజినల్ చూపిస్తే మీ పరిస్థితి ఏమిటి?

గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో కాల్ మాట్లాడి దొరికిపోయి కులాన్ని ఆపాదించుకోవడం, ఒరిజినల్ వీడియోని మీ ఇళ్ళ కొచ్చి చూపిస్తానని చెప్పడాన్ని ఆయన తప్పుపట్టారు. తెలుగుదేశం కార్యకర్తలంతా మీ ఇళ్ళకొచ్చి ఒరిజినల్ చూపిస్తే మీ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మీరు పతనం అంచున ఉన్నారని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రారని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జెడ్పీ చైర్‌పర్సన్‌గా పోతుల సునీతకి చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించారని, 2014లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, ఓడిపోతే రాజకీయ భవిష్యత్తు కొనసాగించడం కోసం ఎమ్మెల్సీ కట్టబెట్టారని గుర్తు చేశారు. రాజకీయ బిక్ష పెట్టిన అధినేత కుటుంబం గురించి మాట్లాడే తీరు ఇదేనా అని ప్రశ్నించారు. వల్లభనేని వంశీ, కొడాలి నాని టీడీపీ బిక్ష పెడితే రాజకీయాలలోకి వచ్చారని గుర్తు చేసుకోవాలన్నారు. గాంధీ మీద జరిగిన ఘటన గురించి ఆవేశంలో చేశారని విజయవాడ సీపీ మాట్లాడటం దుర్మార్గంగా పేర్కొన్నారు. నెల్లూరు ఎస్పీని ఎన్నో ఉన్నత స్థానాల్లో నియమించారని, నేరస్థులను కాపాడుతూ తాడేపల్లి స్క్రిప్ట్ చదివి ప్రజానీకానికి ఏం సందేశాన్ని ఇస్తున్నారని అడిగారు. మీరు ముఖ్యమంత్రి దగ్గర పని చేసే ఫ్యాన్‌పోస్టుకు కూడా పనికిరారని మండిపడ్డారు.

### ప్రధాని పదవికి అవకాశం వచ్చిన వద్దనుకున్న చంద్రబాబు

ప్రధాని మంత్రి పదవికి అవకాశం వచ్చినా వద్దనుకున్న వ్యక్తి చంద్రబాబునాయుడు అని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రాలని అభివృద్ధి క్రమంలో నడిపించిన వ్యక్తి ఆయన అని చెప్పారు. 2014-19 మధ్య అమరావతి రాజధానిగా పెట్టడాన్ని ఆమోదిస్తున్నట్లు జగన్‌రెడ్డి చెప్పారన, ఆ తరువాత పార్టీ మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చినా అమరావతిని రాజధానిగా కొనసాగిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. గెలిచిన తరువాత మూడు రాజధానులు అని ఎందుకు మాట మార్చారని అడిగారు. తల్లి, తండ్రి ఒకరే ఉన్నట్లు రాజధాని కూడా ఒకటే ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రాని అభివృద్ధి చేసింది చంద్రబాబునాయుడని చెప్పారు. వైసీపీ వాళ్లు రూ.15వేల కోట్ల విలువ చేసే భూముల్ని కొట్టేశారని ధ్వజమెత్తారు.

### టీడీపీ కార్యకర్త వెంట్రుక కూడా పీకలేరు

టీడీపీని ఏదో చేయాలనుకున్న చాలా మంది కాలగర్భంలో కలిసిపోయారని హెచ్చరించారు. మీరు అధికారంలో ఉన్నా టీడీపీ కార్యకర్త వెంట్రుక కూడ పీకలేరని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. సూట్ కేసు కంపెనీలు సృష్టించి లక్షల కోట్లు దోచుకున్న అవినీతిపరుడు జగన్‌ను ఉరితీయాలని ధర్మానప్రసాద్ మాట్లాడిన మాటలు ఇప్పటికీ రికార్డులో ఉన్నట్లు తెలిపారు.

రాజశేఖర్‌రెడ్డి మరణం వెనుక జగన్‌పాత్ర ఉందని అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న బొత్స సత్యనారాయణ మాట్లాడినట్లు తెలిపారు. అలాంటి వారిని జగన్ కేబినెట్‌లో పెట్టుకున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులకన్నా నీగురించి నీచంగా మాట్లాడిన వారినినీ కేబినెట్‌లో పెట్టుకున్నావని యరపతినేని శ్రీనివాసరావు జగన్‌రెడ్డిని ఎద్దేవా చేశారు.

---

# అమరావతి రైతుల పాదయాత్రకు జననీరాజనం

**అమరావతి:** అడుగడుగునా అఖండ స్వాగతాలతో.. అమరావతి రైతుల మహాపాదయాత్ర రెండో రోజునా.. ఆకుపచ్చ దండులా ముందుకు సాగింది. సూర్యభగవానుడి రథం ముందుకు కదలగా.. అంబేద్కర్ ఫోటోలు చేతపట్టుకుని.. ఏకైక రాజధాని అమరావతేనంటూ.. గుండెలు పొంగేలా నినాదాలు చేస్తూ.. అన్నదాతలు కదం తొక్కారు. మేళతాళాలు, డప్పువాయిద్యాలతో కళాకారులు అలరించగా.. ఉత్సాహంగా పాదయాత్ర సాగింది. అమరావతి రైతుల మహాపాదయాత్ర రెండోరోజున మంగళగిరి నుంచి ఘనంగా ప్రారంభమైంది. మంగళగిరిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసిన రైతులు.. మూడు రాజధానుల విషయంలో.. ప్రభుత్వం మనసు మారాలని వేడుకున్నారు. మంగళగిరి మెయిన్‌బజార్‌లో వ్యాపారులు ఎదురొచ్చి.. రైతులకు సాదర స్వాగతం పలికారు. ఇళ్లలోని మహిళలు బయటికొచ్చి.. రైతులపై పూలు చల్లి మద్దతు తెలిపారు. మహాపాదయాత్రకు ఆత్మకూరు వద్ద గ్రామస్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. పాదయాత్రికులకు పూలిచ్చి.. జై అమరావతి అంటూ.. గ్రామ పొలిమేర దాటేవరకూ వారి వెంట నడిచారు. మధ్యాహ్నం పెదవడ్లపూడికి పాదయాత్ర చేరుకోగా.. ఊరంతా కదిలివచ్చి.. రైతులతో పాదం కలిపారు. టపాసులు పేల్చి.. దారిపొడవునా పూలు చల్లుతూ.. ప్రతి ఒక్కరూ సంఘీభావం ప్రకటించారు. పెదవడ్లపూడి గ్రామం దాటాక.. భోజన విరామం తీసుకున్న రైతులు.. మధ్యాహ్నం అక్కడి నుంచి యాత్ర తిరిగి ప్రారంభించారు.

# దాడులకు ప్రతిదాడులు తప్పవు!

- నీతులు చెప్పడం కాదు... ఆచరించడం నేర్చుకో!
- మళ్లీ విష సంస్కృతిని తీసుకొస్తున్నారా?
- చెట్లునరకడం, బోర్లు పూడ్చడం ఉన్మాదచర్య
- ఎమ్మెల్యే కేతిరెడ్డిపై పరిటాల శ్రీరామ్ ఆగ్రహం



ధర్మవరం: తెలుగుదేశం కేడర్‌పై దాడులు చేస్తూ ఉంటే ఇలాగే చూస్తూ ఊరుకోమని.. ప్రతి దాడులు తప్పవని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ తీవ్రంగా హెచ్చరించారు. గ్రామాల్లో వైసిపి గూండాలు దాడులు, దౌర్జన్యాలు చేసి.. రాజకీయాలు చేయాలనుకుంటున్నారని ఇలాంటి వాటిని చూస్తూ ఊరుకోబోమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని మల్లేనిపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం జరిగిన ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. గ్రామంలో రెండు వేరు వేరు కులాలకు చెందిన అబ్బాయి అమ్మాయి ప్రేమించుకుని వివాహం చేసుకున్నారు. 25 రోజుల తర్వాత గ్రామానికి వచ్చిన యువకుడితో పాటు అతని వర్గీయులపై కొందరు వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో గాయపడ్డ వారిని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా, పరిటాల శ్రీరామ్ ఇవాళ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి బాధితులను పరామర్శించారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. అధైర్య పడవద్దని,అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇది ఖచ్చితంగా ప్రేమ వ్యవహారంలో జరిగిన దాడి కాదని.. కక్షపూరితంగా కొందరు దాడికి పాల్పడ్డారని పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామంలో రాజకీయంగా ఎదుగుతున్నార న్న కారణంతో ఇలా దాడులు చేయడం ధర్మవరంలో పరిపా టిగా మారిందని శ్రీరామ్ అన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ముదిగుబ్బ మండలంలో జరిగిన దాడినికూడా ఆయన ప్రస్తావించారు.

బత్తలపల్లి మండలంలో ఎస్టీ కులా ని కిచెందిన ఓవ్యక్తి ఫిర్యాదు చేశాడని బోరు బావిని పూడ్చేసిన సంఘటన కూడా జరిగిందని గుర్తుచేశారు. గ్రామాల్లో ఇలాగా దాడులుచేసి దౌర్జన్యాలు చేసిపై చేయి సాధిద్దామని అనుకుంటే అది పొరపాటు అని వైసిపి నాయకులపై పరిటాల శ్రీరామ్ ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇలాంటి సంఘటనలను ఖండించాలని అన్నారు. ఆయన పొద్దునలేచినప్పటి నుంచి నీతి వాక్యాలు బాగా చెబుతారని, కానీవాటిని ఆచరించాలని కూడా సూచించారు. ధర్మవరం ప్రాంతప్రజలు ఎప్పుడు ప్రశాంతత మాత్రమే కోరుకుంటున్నారని కానీ గ్రామాల్లో మళ్ళీ చెట్లు నరకడం, బోర్లు పూడ్చివేయడం వంటి సంఘటనలు చేస్తున్నారని ఇది ఎంతమాత్రంసరికాదన్నారు. గ్రామాల్లో ఇలాంటిసంఘటనలు జరిగి కక్షలు రేగితే దానికి ఎమ్మెల్యేనే బాధ్యతవహించాల్సి ఉంటుందని అన్నారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన కార్యకర్తకు పరామర్శ

రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం హరియాన్ చెరువు గ్రామానికి చెందిన చిత్ర వారాది అధిక అప్పుల భారంతో, క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసి అపస్మారకదశలో అత్యవసర చికిత్సవిభాగంలో చికిత్సపొందుతుండగా శ్రీరామ్ అతడ్ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులతో చర్చించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అండగా నిలుస్తామని భరోసాఇచ్చారు. పరిటాల శ్రీరామ్ వెంట పార్టీ నేతలు కమతం కాటమయ్య, వేణు గోపాల్ రెడ్డి, గంగులకుంట రమణ, కన్వీనర్ లక్ష్మన్న, మహేష్, విజయసారధి తదితరులు ఉన్నారు.

# గిరిజనరైతు బోర్లను ధ్వంసం చేసిన వైసిపి సర్పంచ్

- పరిశీలించిన ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్
- రోజురోజుకు శృతిమించుతున్న వైసిపి ఆగడాలు
- పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం దారుణం
- ఎమ్మెల్యే కేతిరెడ్డి రాజీనామాకు శ్రీరామ్ డిమాండ్



ధర్మవరం: తెలుగుదేశం పార్టీ నాయకుడు గిరిజన కృష్ణయ్య పొలంలో వైసీపీ సర్పంచ్ కుట్రపూరితంగా బోర్లను ధ్వంసం చేయడం సరికాదని పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం తంబాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడు, గిరిజన రైతు కృష్ణయ్య పొలంలో జరిగిన ఘటనను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. రైతును పరామర్శించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ క్రిష్టయ్య పొలంలో పంటలు పండించి అభివృద్ధి చెందుతుంటే స్థానిక వైసీపీ సర్పంచ్ ఓర్వలేక గతంలో కరెంటు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశాడని తెలిపారు. గిరిజన రైతు కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చుకొని కరెంటు బిగించుకునే తరుణంలో రాత్రికి రాత్రి వైసీపీ సర్పంచ్ జెసిబి లతో మోటార్లను, బోర్లను, స్టార్టర్ బాక్స్ లను ధ్వంసం చేయించడం దారుణం అన్నారు. దౌర్జన్యంగా జెసిబి లతో బోర్లను ధ్వంసం చేయించడం రాక్షస పాలనకు పరాకాష్ట అని తెలిపారు. అధికారులు తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక వైసీపీ సర్పంచ్ పై ఇప్పటికే గ్రామంలో మూడు ఎస్సీ, ఎస్టీ కేసులు ఉన్నా పోలీసులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. గుడ్ మార్నింగ్ వాక్ అంటూ తిరుగుతూ నీతి వాక్యాలు మాట్లాడే ఎమ్మెల్యే ఈ ఘటనపై ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పోలీసులు కూడా ఇలాంటివారిని వెనకేసుకు రావడం దారుణం అన్నారు. వైసీపీ సర్పంచ్ కు వత్తాసు పలుకుతూ గిరిజన రైతు కుటుంబానికి న్యాయం చేయలేని ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పరిటాల శ్రీరామ్ భరోసా కల్పించారు.

# దుల్హాన్ పథకాన్ని రూ.లక్షకు పెంచుతానని మోసం

**10 చదువితేనే పెళ్లి చేసుకోవాలా? మైనారిటీలను ఓటు బ్యాంకుగా చూస్తున్న జగన్‌రెడ్డి**

**టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్**



అమరావతి: దుల్హాన్ పథకం కింద ఇస్తున్న రూ.50 వేలను తాను అధికారంలోకి వస్తే రూ.లక్షకు పెంచుతానని జగన్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుల్హాన్ పథకానికి తలా, తోకా లేని కొత్త నింబంధనలు పెట్టారని మండిపడ్డారు. జగన్ రెడ్డి మైనార్టీలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక వారిని మోసం చేశారని ధ్వజమెత్తారు. 2015లో టీడీపీ హయాంలో జీవో నెం.67 ద్వారా చంద్రబాబు దుల్హాన్ పథకం కింద పేద కుటుంబాలలో పెళ్లి జరిగితే రూ.50వేల చొప్పున 32,722 కుటుంబాలకు దాదాపు రూ.163 కోట్లు అందజేసి ఆదుకున్నట్లు వివరించారు.

## కొత్త డ్రామాకు తెరలేపిన వైసీపీ ప్రభుత్వం

వైసీపీ ప్రభుత్వం దుల్హాన్ పథకం పనికిమాలిన మార్పులు చేసి కొత్త డ్రామాకి తెరలేపిందన్నారు. మూడున్నరేళ్లు దుల్హాన్ పథకాన్ని రద్దు చేసి, మైనారిటీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. 10వ తరగతి చదివి ఉంటేనే దుల్హాన్ పథకానికి అర్హులని, కరెంటు బిల్లు 300 యూనిట్లు దాటకూడదని, పెన్షన్లు తీసుకొనే వారు అనర్హులని, పల్లెలలో రూ.10వేలకు, పట్టణాలలో రూ.12వేలకు మించి ఆదాయం ఉండకూడదని కొత్త కొత్త నిబంధనలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 10 చదివితేనే పెళ్లా?

10వ తరగతి చదువుకుంటేనే పెళ్లి చేసుకోవాలా అని ప్రశ్నించారు. ఇదంతా పథకం వర్తింపజేయ కూడదనే ఉద్దేశంతో చేసిందేనన్నారు. పథకం అమలు చేయలేమని ప్రజల ముందు ఒప్పుకోండన్నారు. కొన్ని పథకాలు అమలు చేయడం తమవల్ల కాదని కోర్టు ముందు చేతులెత్తేసిన విషయం గుర్తు చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రూ.10 వేలతో కుటుంబం గడవడం కష్టమని తెలిపారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎంఎఫ్‌సీ) అనేది రాష్ట్రంలో ఉందా అన్న అనుమానం కలుగుతోందన్నారు. జూన్ 2019 నుంచి ఆగస్టు 2021 వరకు మైనార్టీ నిధులు రూ.1,483 కోట్లను దారి మళ్లించినట్లు తెలిపారు. వైసీపీలోని మైనార్టీ నాయకులు ఏ ఒక్క అన్యాయం గురించి అధిష్టానాన్ని ప్రశ్నించలేదని చెప్పారు. మైనార్టీలకు ఒక్క రూపాయి కూడ ఖర్చు పెట్టలేని కార్పొరేషన్‌ను మూసేయడమే మంచిదని సలహా ఇచ్చారు.

## రూ. 8 వేల కోట్లు ఎవరికిచ్చారో చెప్పాలి

అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజద్ బాషా రూ. 8 వేల కోట్లు మైనార్టీలకు ఇచ్చినట్లు చెబుతున్నారని, ఎవరికిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మైనార్టీలపై అనేక దాడులు జరిగాయని చెప్పారు. 2019 నుంచి 2022వరకు దాదాపు 50 దాడులు జరిగినట్లు వివరించారు. హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు ఇలా అనేకం జరిగాయని, ఒక్క దానిపై కూడా ప్రభుత్వం నోరు విప్పలేదన్నారు. దాచేపల్లిలో మైనార్టీ బాలికపై అత్యాచారయత్నం చేస్తే ఆ కుటుంబాన్ని ప్రజా వేదికకు పిలిపించి న్యాయం చేసిన గొప్ప వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని చెప్పారు. ఆ ఉన్మాదిని ఉరి తీయమని ఆ కుటుంబం కోరగా భయపడి ఆ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డినట్లు తెలిపారు. చంద్రబాబుకు మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధి జగన్ రెడ్డికి లేదన్నారు. మైనార్టీలకు ఏం అన్యాయం జరిగినా 24 గంటల్లో స్పందించే వ్యక్తి చంద్రబాబు నాయుడు అని చెప్పారు. జగన్ రెడ్డి కపట ప్రేమ చూపించి మైనార్టీలను మోసం చేస్తున్నారని మౌలానా ముస్తాక్ అహ్మద్ మండిపడ్డారు.

# చంద్రబాబు, లోకేష్‌లపై ఒక్క ఆరోపణ రుజువుచేయలేకపోయారు

**కాలర్ పట్టుకున్నా, చీపురుతో కొట్టినా ఆత్మాభిమానంలేని పోలీసులు - తెలుగు యువత అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ**

అమరావతి: వైసీపీ నేతలు అధికారంలోకి రాకముందు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు చేశారని, అధికారంలోకి వచ్చిన తరువాత రుజువు చేయలేకపోయారని తెలుగు యువత అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ అన్నారు. మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు లక్షల కోట్లు, లోకేష్ ఫైబర్ గ్రిడ్‌లో రూ.2 వేల కోట్లు అవినీతి చేశారని, తాము అధికారంలోకి వచ్చాక వారిపై కేసులు పెట్టి, అరెస్టు చేయిస్తామని నానా ప్రగల్బాలు పలికి, ఒక్క పైసా అవినీతి కూడా నిరూపించలేకపోయారన్నారు. లోకేష్‌పై ట్రాక్టర్ సరిగా నడపలేదని, గోరంట్ల మాధవ్ వీడియో మార్ఫింగ్ చేశారని... చెత్త కేసులు పెట్టారని మండిపడ్డారు. మాధవ్ ఎపిసోడ్ మొదలైనప్పటి నుంచి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌ని, తనను ఆ కేసులో ఇరికించే ప్రయత్నం మొదలుపెట్టారన్నారు. ఈ ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలున్నాయని



చెప్పారు. వీడియో మార్ఫింగ్ చేయాల్సిన అవసరం తమకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. చింతకాయల విజయ్, లోకేష్ ఇద్దరూ అమెరికాలో ఒకరు డబుల్ మాష్టర్ డిగ్రీలు, మరొకరు ఎంబీఏ చేశారని, తాను లండన్‌లో ఎంఎస్ చేశానని ఇంతటి ఉన్నత చదువులు చదివిన తాము ఇలాంటి చిల్లర పనులు చేయం అని స్పష్టం చేశారు. తాము నీతి, నిజాయితీ గల నాయకుడు చంద్రాబాబు నాయకత్వంలో నడుస్తున్నవారమని చెప్పారు. ఇలాంటి చిప్ ట్రిక్‌లు తమకు తెలియవని, విలువైన రాజకీయాలతో బతుకుతున్నామని తెలిపారు. మీ అరాచకాలు మితిమీరిపోతున్నాయని, కొంతమంది కళంకిత పోలీసు అధికారులు వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, తాము అధికారంలోకి వచ్చాక వారంతా ఇబ్బందులు పడక తప్పదని హెచ్చరించారు.

## కాలర్ పట్టుకున్నా, చీపురుతో కొట్టినా ఆత్మాభిమానంలేని పోలీసులు

విజయవాడలో ఓ వైసీపీ కార్యకర్త పోలీసు కాలర్ పట్టుకున్నా చర్యలు లేవన్నారు. శ్రీకాళహస్తిలో అధికార పార్టీ నాయకుడి భార్య కానిస్టేబుల్‌ను చీపురుతో కొడితే అప్పుడు పోలీసుల ఆత్మాభిమానం ఏమైందని ప్రశ్నించారు. గుంటూరులో ఓ మహిళా ఎస్ఐ ఇంటికెళ్లి ఆవిడ కారు ధ్వంసం చేసినా స్పందించరా అని అడిగారు. ఈ మూడు సంఘటనలు ఒక్కరోజు జరిగినవేనని తెలిపారు. వెలుగులోకి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయోనని అన్నారు. పోలీసులపై వైసీపీ కార్యకర్తలు తెగబడుతున్నా పోలీసులు ఎందుకు స్పందించడంలేదని అడిగారు. సంతోష్, బొబ్బిలి వెంగళరావులపై తప్పుడు కేసులు పెట్టి కోర్టుతో మొట్టికాయలు తిన్నారని, మళ్లీ తమ కేసు విషయంలో మొట్టికాయలు తినడం ఖాయమని బండారు వంశీకృష్ణ చెప్పారు.

# రైతులను ఆదుకోవడం చేతకాని చెత్త ప్రభుత్వం

● కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా



రాయదుర్గం: భారీ వర్షాలు, వరదలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోలేని చెత్త ప్రభుత్వాన్ని జగన్ రెడ్డి సర్కారు రూపంలో రాష్ట్రంలో చూస్తున్నామని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు నిప్పులు చెరిగారు. మంగళవారం ఉదయం ఆయన బొమ్మణహాల్ మండల టీడీపీ నాయకులు, రైతులతో కలిసి స్థానికి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అధిక వర్షాల వల్ల కుళ్ళిపోయిన వేరుశెనగ, ప్రత్తి మొక్కలతో ఆయన ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. హగరి నది ఉగ్రరూపం దాల్చడంతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ... అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల బాధ్యతారహిత్యం వల్లే రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లిందన్నారు. అధికారులు ముందే రైతులను అప్రమత్తం చేసింటే, కొంత వరకు పంటలను కాపాడుకోవడానికి అవకాశం ఉండేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించేటప్పుడు గ్రామాల్లో ముందుగానే దండోరా వేయించి ప్రజలను, రైతులను అప్రమత్తం చేసేవాళ్లమని ఆయన గుర్తు చేశారు. రైతుల కోసమే ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల వల్ల ఓరిగిందేమి లేదని దుయ్యబట్టారు. దాదాపు 15 రోజుల నుండి వరదలు వస్తున్నా ఒక్క అధికారి, ప్రజా ప్రతినిధి కూడా తమకు భరోసా, ధైర్యం కల్పించడం లేదని రైతులు కాలవతో ఆవేదన చెందారు. రైతుల్ని ఆదుకొంటామని ఎమ్మెల్యే కాపు ఎందుకు భరోసా కల్పించడం లేదంటూ నిలదీశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు బలరామి రెడ్డి, హనుమంత రెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు వెంకటేశులు, మాజీ కన్వీనర్ చలపతి, జగన్నాథ్, జిల్లా బిసి నాయకుడు కేశన్న, తిమ్మరాజు, అప్పారావు, ఎల్. బి నగర్ మోహన్, ధనుంజయ, కొత్తపల్లి మల్లికార్జున, మహేంద్ర, సంగప్ప, దర్గాహొన్నూరు ఆనంద్, బసప్ప, దిలీప్, పయ్యావుల బాబు, సొల్లాపురం బాబు, మొండి మల్లికార్జున, హరేసముద్రం తిప్పేస్వామి, నవీన్, దుర్గాప్రసాద్, మురళీ, ప్రభు, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

● శ్రేణులకు చినరాజప్ప సూచన




పెద్దాపురం: నియోజకవర్గంలోని ఓటర్ల జాబితా వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని శ్రేణులకు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సూచించారు. సోమవారం పెద్దాపురం పట్టణం నందు పెద్దాపురం రూరల్ మండల క్లస్టర్ - 2 సంబంధించి సమావేశం నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా చినరాజప్ప మాట్లాడుతూ బూత్‌స్థాయి కన్వీనర్లు, బూత్ కో-కన్వీనర్స్‌తో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, క్లస్టర్ - 2 బాధ్యులు కందుల విశ్వేశ్వరరావు, పెద్దాపురం మండల పార్టీ అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కనుసైగ చేస్తే మీరు రోడ్లపై తిరగగలరా?

## కొడాలి నాని, దేవినేని అవినాష్ లకు ఉమ్మడి కృష్ణా టిడిపి హెచ్చరిక




విజయవాడ: తెలుగుదేశం పార్టీ దయాదాక్షిణ్యాలతో రాజకీయ భిక్ష పొంది ఇప్పుడు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడి కుటుంబం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మాజీ మంత్రి కొడాలి నాని, వైసీపీ నాయకుడు దేవినేని అవినాష్ లపై ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ సమావేశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడి ప్రజాస్వామ్యయుత వైఖరి కారణంగా వైసీపీ నేతల ఆటలు సాగుతున్నాయని, చంద్రబాబు ఒక్క కనుసైగ చేస్తే మీరు రోడ్ల మీద తిరగలేరని టిడిపి నేతలు హెచ్చరించారు. విజయవాడ గురు నానక్ కాలనీలోని ఎన్ఎసి కళ్యాణ మండపంలో మంగళవారం నాడు ఉమ్మడి కృష్ణా జిల్లా టిడిపి నేతల సమావేశం ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, మచిలీపట్నం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని, వైసీపీ నాయకుడు దేవినేని అవినాష్ లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు పెట్టిన భిక్షతో ఎమ్మెల్యే అయిన కొడాలి నాని ఇప్పుడు చంద్రబాబు కుటుంబం పైనే అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రి పదవి పోవడంతో కొడాలికి మతిభ్రమించిందన్నారు. గుడివాడ వీధుల్లో చిరిగిన నిక్కర్లు వేసుకు తిరిగిన నాని ఇసుక అక్రమ తవ్వకాలు, జూదాలు, మహిళలతో క్యాబరే డాన్సుల ద్వారా డబ్బు సంపాదించిన నీచుడని విమర్శించారు. కొడాలికి దమ్ముంటే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ లను రాజకీయంగా ఎదుర్కోవాలే కానీ సేవా కార్యక్రమాలతో ముందుకు సాగే తల్లి భువనేశ్వరిపై తప్పుడు విమర్శలు చేయడం శోచనీయమన్నారు. కొడాలి నాని బిడ్డలకు డిఎన్ఏ టెస్టు చేయించి ఆ రిపోర్టులు మెడలో వేసి పంపగలవా అని నిలదీశారు. పోలీసు భద్రత నడుమ తిరిగే కొడాలి నాని దమ్ముంటే ధైర్యంగా రోడ్డు మీదకు రావాలని సవాల్ చేశారు. తెలుగుదేశం ఆడపడుచులు కొడాలికి చెప్పు దెబ్బలతో సన్మానం చేస్తారని హెచ్చరించారు. ఆర్థిక నేరస్థుడు జగన్మోహనరెడ్డి రాజకీయంగా తెలుగుదేశం పార్టీని ఎదుర్కోలేక కొడాలి వంటి నీచ రాజకీయ నాయకులను ప్రోత్సహించి ఇలాంటి వ్యక్తిత్వ హననానికి పాల్పడడం సిగ్గుచేటని టిడిపి నేతలు ముక్తకంఠంతో ఖండించారు. గుడివాడ వీధుల్లోనే కొడాలి నానిని ప్రజలు గుడ్డలిప్పి కొట్టే రోజు దగ్గర్లోనే ఉందని టిడిపి నేతలు హెచ్చరించారు. టిడిపి సీనియర్ నేత చెన్నుపాటి గాంధీపై అవినాష్ అనుచరులు దాడి చేసి ఆయన కన్ను పొడిచేయడంపై మండిపడ్డారు. కన్నుకు కన్ను, ప్రాణానికి ప్రాణం తమ అధినేత చంద్రబాబు సిద్ధాంతం కాదని, రాజకీయంగానే అవినాష్ కు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. దమ్ముంటే వచ్చే ఎన్నికలలో అవినాష్ విజయవాడ తూర్పు నియోజకవర్గంలో గద్దె రామ్మోహన్ ను ఎదుర్కోవాలని సవాల్ చేశారు. సమావేశానికి పరిశీలకునిగా వచ్చిన కొండెపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడడమే లక్ష్యంగా టిడిపి శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ నియోజకవర్గాల టిడిపి ఇంఛార్జులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, రావి వెంకటేశ్వరరావు, ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, జయమంగళం వెంకటరమణ, బోడే ప్రసాద్, బచ్చుల అర్జునుడు, కాగిత కృష్ణ ప్రసాద్, బూరగడ్డ వేదవ్యాస్, వర్ల కుమారరాజా, నల్లగట్ల స్వామిదాస్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి, టిడిపి నాయకులు గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, గన్నే ప్రసాద్, లింగంనేని శివరామకృష్ణ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్, కార్యదర్శి దేవతోటి నాగరాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వైబీ రాజేంద్రప్రసాద్, అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు.

# ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అన్నా క్యాంటీన్లు కొనసాగిస్తాం

● చంద్రగిరిలో పులివర్తి నాని ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



చంద్రగిరి: రాష్ట్రంలో అన్న క్యాంటీన్‌లపై జరుగుతున్న వైసీపీ మూకల దాడిని నిరసిస్తూ మంగళవారం చంద్రగిరి నియోజకవర్గం పాకాల పట్టణం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలకు స్వయంగా పులివర్తినాని పేదలకు భోజనం వడ్డించారు. పెదలకు అన్నం పెడుతుంటే జగన్‌రెడ్డికి నచ్చడంలేదని కాబట్టే అన్నా క్యాంటీన్లు కూల్చివేస్తున్నారని పులివర్తి నాని మండిపడ్డారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పేదలకు భోజనం పెట్టడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ప్రోత్సాహంతో రెచ్చిపోతున్న కొడాలి నాని

● పర్చూరు పీఎస్‌లో ఫిర్యాదు చేసిన టీడీపీ శ్రేణులు

పర్చూరు: జగన్‌రెడ్డి ప్రోత్సాహంతో కొడాలి నాని రెచ్చిపోతున్నాడని, చంద్రబాబు కుటుంబాన్ని కించపరిచే విధంగా ప్రవర్తించిన కొడాలి నానీపై చర్యలు తీసుకోవాలని పర్చూరులో టీడీపీ శ్రేణులు డిమాండ్ చేశారు. కొడాలి నాని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నా జగన్‌రెడ్డి ఇంత వరకు ఖండించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. అంతక ముందు పర్చూరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొడాలి నానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

● పిచ్చివాగుడు వెనుక ఉన్న జగన్‌రెడ్డిపై కూడా చర్యలు తీసుకోవాలి

బాపట్ల: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యుల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని మీద న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాపట్ల టౌన్ పోలీసుస్టేషన్ నందు ఎస్.ఐ సింగయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ... రాజకీయాలలో హుందాతనం, నలుగురికి ఆదర్శంగా నిలిచే గుణం ఉండాలని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ నాయకుల భాష, ప్రవర్తన వలన విలువలు దిగజారి, రాజకీయాలు అంటేనే ప్రజల్లో అసహ్యం మొదలైందన్నారు. మంత్రి పదవి పోయిన తరువాత కొడాలి నానికి మతిభ్రమించిది, అందుకే పిచ్చి వాగుడు వాడుతున్నారు. సభ్యత, సంస్కారం గాలికొదిలేసి రాజకీయాలకు సంబంధం లేని కుటుంబ స్త్రీల గురుంచి అసభ్యంగా మాట్లాడుతున్న కొడాలి నాని, అతనిని సమర్ధిస్తున్న జగన్‌రెడ్డి వల్ల రాజకీయాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. వారి అడుగుజాడల్లో నడుస్తూ కిందిస్థాయిలో వైసీపీ కార్యకర్తలు కూడా రెచ్చిపోతు మహిళలు అనే గౌరవం కూడా లేకుండా ప్రవర్తిస్తున్నారు. ఎన్టీఆర్ పెంపకం, చంద్రబాబు నాయుడు క్రమశిక్షణ అందరికి తెలుసు.. అలాంటి కుటుంబం మీద విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన కుటుంబం మీదే చిల్లర వ్యాఖ్యలు చేస్తుంది చూస్తుంటే, తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన చందం గుర్తొస్తుందన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జగన్మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యుల పేర్లు బయటకు వస్తున్న విషయం ప్రక్కదారి పట్టించడానికే బాబు కుటుంబ సభ్యుల మీద అసభ్య వ్యాఖ్యలు చేస్తున్నారు. ఖబడ్దార్ కొడాలి నాని, తక్షణమే బయటకు వచ్చి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పాలి. వెంటనే అనుచిత వ్యాఖ్యలు చేసిన కొడాలి నాని మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నరేంద్ర వర్మ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాత జయప్రకాష్ నారాయణ, సలగల రాజశేఖర్ బాబు, పమిడి భాస్కరరావు, తానికొండ దయబాబు, తోట నారాయణ, నక్కల వెంకట స్వామి, వడ్లమూడి వెంకటేశ్వరరావు, ముక్కముల సాంబశివరావు, ఏపూరి భూపతిరావు, పల్లం సరోజిని, జిట్టా ప్రమీలరాణి, నన్నపనేని సులోచన, వేమవరపు విజయ, కట్ట సుజాత, చెన్నుపాటి హైమావతి, రుక్మిణి, పంగులూరి శ్రీనివాసరావు, ఊట్ల రామారావు, బూర్లె రామ సుబ్బారావు, విన్నకోట వీరయ్య నాయుడు, బడుగు నాగేశ్వరరావు, షైక్‌షాక, దుర్గ శాస్త్రి, కొల్లూరి వెంకటరావు, షైక్ అబ్రార్, పరిశ రమేష్ గౌడ్, కనమాల నాగరాజు, ఆదే వంశీ, ఐనంపూడి షాలేం రాజు, తాహెర్, మద్దిబోయిన బుల్లియ్య, సమ్మెట నాగేంద్రరెడ్డి, పల్లం జీవన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కొడాలి నాని ఊరపందితో సమానం

● చిట్టిబాబు మండిపాటు



టీడీ నెల్లూరు: కొడాలి నాని ఊరపందితో సమానమని, అటువంటి వ్యక్తిని సభ్య సమాజం నుంచి వెలెయ్యాలని నియోజకవర్గ కో ఆర్డినేటర్ చిట్టిబాబు మండిపడ్డారు. కొడాలి నాని జన్మ మనిషి జన్మ కాదని... ఊర పంది జన్మ... అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడాలి నాని అన్నం తినడం లేదని అశుద్ధం తినే వాడికి మంచి మాటలు ఏవిధంగా వస్తాయన్నారు. చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించే స్థాయిలో కొడాలినాని లేదని, నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# కొడాలి నాని వ్యాఖ్యల వెనుక జగన్‌రెడ్డి ఉన్నాడు

● పూతలపట్టులో టీడీపీ నేతల మండిపాటు



పూతలపట్టు: కొడాలినాని ఒక లోఫర్ అలాంటి వాడికి చంద్రబాబును విమర్శించే అర్హత లేదని పూతలపట్టులో టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడాలి నాని వ్యాఖ్యల వెనుక జగన్మోహన్‌రెడ్డి ఉన్నాడనే విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలుసునని, ఆడవారిని అడ్డుపెట్టుకుని నీచరాజకీయం చేసే జగన్‌రెడ్డికి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. కొడాలి నాని వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన గౌరు చరితారెడ్డి



పాణ్యం: పేద ప్రజల ఆకలి బాధలు తీర్చే లక్ష్యంతో మంగళవారం ఓర్వకల్‌లోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గౌరు చరితారెడ్డి ప్రారంభించారు.

# కొడాలి నానిని పెంచిపోషిస్తున్న జగన్‌రెడ్డి

● అద్దంకిలో పోలీసులకు టీడీపీ నేతల ఫిర్యాదు



అద్దంకి: కొడాలి నాని లాంటి వ్యక్తులను పెంచిపోషిస్తున్న జగన్‌రెడ్డికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొడాలినానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కొడాలి నాని వ్యాఖ్యల వెనుక జగన్‌రెడ్డి ఉన్నాడు కాబట్టే అతను ఆవిధంగా రెచ్చిపోతున్నాడని, స్త్రీలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం ఎల్లకాలం చెల్లదన్నారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల కాలనీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి : ముద్దరబోయిన

● నూజివీడులో పర్యటించిన టీడీపీ నేత



నూజివీడు: పేదల కాలనీల్లో సీసీ రోడ్లు వేయడానికి కూడా వైసీపీ నాయకులకు మనసు రావడం లేదని నూజివీడు నియోజకవర్గ టీడీపీ నేత ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీల్లో కనీసం డ్రైన్లు కూడా శుభ్రపరడం లేదని, వైసీపీ నాయకులు ఉండే ప్రాంతాల్లో మాత్రం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారని అన్నారు. వెంటనే నిరుపేదలు నివసించే కాలనీల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం నూజివీడు పట్టణంలోని 28వ వార్డులో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా రోగాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాడు నేడు అంటూ పాఠశాలలు అభివృద్ధి పరుస్తున్నామని ప్రకటనలు ఇస్తున్న ప్రభుత్వం స్థానికంగా ఉన్న అప్పారావు పాఠశాలను ఎందుకు అభివృద్ధి చేయలేదో చెప్పాలన్నారు. పాఠశాల ఆవరణలో సాంఘిక కార్యకలపాలకు పాల్పడుతున్నారని, విరిగిన గోడలతో ఉన్న పాఠశాల దుస్థితిని మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, పాదం సత్యనారాయణ, కందుపల్లి చేన్నారావు, మండ శ్రీనివాసరావు, తలపంటి రాజశేఖర్, గొల్లు దుర్గాదేవి, యార్లగడ్డ ప్రసాద్, దాసరి స్వామి, వేమూరి కృష్ణరావు, గోగినేని మధు కిరణ్, దారుగ జగదీష్ (బుడ్డీ), షేక్ సుభాని, కొలుసు శివ, వేమారెడ్డి రామరాజు, షేక్ మీర్జావాలి, ముళ్ళపూడి రామారావు, చలమాల కిరణ్ కుమార్, షేక్ మునాఫ్, రాయి రంగారావు, జ్యోతుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నాని ఓ చీడ పురుగు

● రొద్దంలో టీడీపీ శ్రేణుల ఆందోళన... పోలీసులకు ఫిర్యాదు



సత్యసాయిజిల్లా: కొడాలి నాని లాంటి చీడ పురుగుల్ని సమాజం నుంచి వెలేయాలని, అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక రొద్దం పోలీస్ స్టేషన్‌లో టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. కొడాలి నాని వ్యాఖ్యల వెనుక జగన్‌రెడ్డి ఉన్నాడు కాబట్టే ఆ విధంగా రెచ్చిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి పదవిలో ఉన్న జగన్‌రెడ్డి... నాని లాంటి చెత్త వెదవ వాగుతున్న రోత కోతల్ని ఎందుకు ఖండించడం లేదన్నారు. కోడాలి నానీని వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని, చంద్రబాబు కుటుంబానికి జగన్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య, మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ, టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు వాల్మీకి చంద్ర, మహిళా నాయకురాలు లీలావతి, నారాయణ, బెల్దర్ కిస్త, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్ని కించపరిచేలా కొడాలి నాని వ్యాఖ్యలు

● పోలీసులకు ఫిర్యాదు చేసిన పొన్నూరు టీడీపీ నేతలు



పొన్నూరు: టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన కుటుంబాన్ని విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదని, ఆయన వాడుతున్న అసభ్య పదజాలం రాష్ట్రంలోని మహిళల్ని కించపరిచేలా ఉందని, వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని పొన్నూరులో టీడీపీ శ్రేణులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక టీడీపీ నేతలు పఠాన్ మహమ్మద్ ఖాన్, బండ్లమూడి బాబురావులకు వినతిపత్రం అందజేశారు. స్త్రీలను అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి రాజకీయం చేయాలని చూస్తున్నారని, ఢిల్లీ లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు బూతుల రాజుగా పేరుపొందిన కొడాలి నానీని జగన్‌రెడ్డి పావుగా వాడుతున్నారని మండిపడ్డారు. సమాజంలో అలజడి సృష్టించి వివిధ వర్గాల మధ్య విద్వేషాలు పెంచటం కోసమే నాని చేత ఈ రకమైన వ్యాఖ్యలు చేయిస్తున్నారని, ఇటువంటి నీచమైన రాజకీయం మానుకోకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ అంటే వైసీపీ నేతలకు భయం ఎందుకు?

● బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఒక్కరోజు అన్నా క్యాంటీన్



కొత్తపేట: పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ అంటే వైసీపీ నేతలకు భయం ఎందుకనీ బండారు సత్యానందరావు ప్రశ్నించారు. పేదలకు అన్నం పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే పార్టీ టీడీపీ అయితే, పేదలకు సున్నం పెట్టే పార్టీ వైసీపీ అని ఆయన వ్యాఖ్యానించారు. అన్నా క్యాంటీన్లపై దాడులను నిరసిస్తూ ఆలమూరులో టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఒక్క రోజు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశారు. పేదల ఆకలని తీర్చేది అన్న క్యాంటీన్... ఐదు రూపాయలకే అన్నం పెట్టి ఆహారాన్ని పేదలకు అందుబాటులోకి తెచ్చింది చంద్రబాబు ప్రభుత్వమని, అటువంటి క్యాంటీన్ మూసివేయడం తగదన్నారు. పేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా తిరిగి పునఃప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, మెర్ల గోపాలస్వామి, ఒంటిపల్లి సతీష్, కంఠంశెట్టి శ్రీనివాస్, గుత్తుల పట్టాభి, ముదునూరి వెంకట్రాజు, సయ్యాపురాజు రామకృష్ణ రాజు, చిలువూరి సతీష్ రాజు, ధరణాల రామకృష్ణ, రామాంజనేయులు శేషగిరిరావు, ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, ఈదల నల్ల బాబు, సిద్ది రెడ్డి పెద్దకాపు, కరుటూరి నరసింహారావు, గుత్తుల శీను, కప్పల సునీల్, తాడి శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి వెంకటరత్నం,దండంగి మమత రామారావు, వక్కపట్ల లక్ష్మణరావు, అనసూరి శివప్రసాద్, భావన శీను, బోడపాటి మారుతీ రావు,కొమ్ము నారాయుడు, బళ్లారి కృష్ణ, దొండపాటి సుబ్బరాజు, దున్నే స్వామి నాయుడు, కొన శ్రీనివాసు,తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని ఒళ్ళు దగ్గర పెట్టుకో

● కుక్కునూరులో టీడీపీ శ్రేణుల ఆందోళన



పోలవరం: కొడాలి నాని ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్రమైన పరిణామాలుంటాయని కుక్కునూరు టీడీపీ శ్రేణులు హెచ్చరించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కుక్కునూరు మండల పార్టీ ఆధ్వర్యంలో శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కొడాలి నానిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ములిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి నాయకుల మాటలకు అడ్డు, అదుపు లేకుండా పోతోందని ముఖ్యంగా కొడాలి నాని వాడుతున్న పరుష పదజాలం తారాస్థాయికి చేరిందని, వైసీపీ వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఉన్నారని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల్ని పక్కదారి పట్టించేందుకు కొడాలి నాని చేత ఈ కరంగా అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్నారని అన్నారు. కొడాలి నాని వెంటనే చంద్రబాబు కుటుంబానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, కుక్కునూరు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పిచ్చుక రాజు, కోటగిరి సత్యనారాయణ, చుంచు సత్యనారాయణ, పులి శ్రీనివాసరావు, ముప్పాళ్ళ సత్యనారాయణ, కె.రమణరాజు, ముప్పాళ్ళ సాంబశివరావు, నకిరకంటి భాస్కరరావు, మండల తెలుగుయువత అధ్యక్షులు అంగిరేకుల బాలాజీ, గుర్రం ఉదయ్, కుంజా భద్రం, శీలం లక్ష్మయ్య, బిట్ర శివయ్య, చిరవల్లి సర్పంచ్ సత్యనారాయణ, కంటిపల్లి రామకృష్ణ, సొడే చంద్రయ్య, ఐటిడిపి మండల కో ఆర్డినేటర్ కుక్కునూరు మురళీ మోహన్, వి.రాంబాబు, తెలుగుయువత నియోజకవర్గం కార్యదర్శి పాదం రాము, నకిరికంటి వెంకటేశ్వరావు, బచ్చలకూర సత్యనారాయణ, బడుగు మల్లేష్, పిచ్చుక హరిబాబు, నరేంద్ర రాజు, సురేష్, కె వెంకట ముత్యం, రావి శ్రీనివాసరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, దనేకుల సత్యనారాయణ, చిలుకూరి వెంకన్న, మాదగిరి రామకృష్ణ, మెడబలిమి రాంబాబు, నంబూరి పుల్లారావు, రుద్ర రమణరాజు, టీ రవి, పులి శంకరరావు, ఆటోయూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతులకు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సంఘీభావం



అమరావతి : అమరావతి రైతులు చేపట్టిన మహా పాదయాత్ర 2.0కు పెద్ద వడ్లపూడి వద్ద రైతులను కలిసి వారి యాత్రకు టీడీపీ జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సంఘీభావం తెలిపారు.

## నెలాఖరులోగా తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేపట్టాలి: మాలేపాటి



కావలి: నెలాఖరులోగా తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేపట్టాలని, లేని పక్షంలో ఆర్అండ్‌బి కార్యాలయాన్ని ముట్టడిస్తామని నియోజకవర్గ టీడీపీ నేతల మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరించారు. మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి తుమ్మలపెంట రోడ్డుకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ డౌన్ డౌన్, తుమ్మలపెంట రోడ్డు వెంటనే నిర్మాణం చేపట్టాలనే నినాదాలతో హోరెత్తించారు. అనంతరం స్థానిక ఆర్అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేశారు. జగన్‌రెడ్డి హయాంలో రోడ్ల పరిస్థితి మరీ దారుణంగా మారిందని, రాష్ట్రంలోని రోడ్లపై ప్రయాణించాలంటే ప్రజలు భయపడే రోజులు వచ్చాయన్నారు. జూలై 15 కల్లా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లుకు మరమ్మత్తులు చేపడతామని చెప్పిన జగన్‌రెడ్డి ఇంత వరకు రోడ్ల నిర్మాణం ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం జరిగే వరకు తాము పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు డబ్బులు రైతులకు ఎప్పుడు చెల్లిస్తారు?**

ధాన్యం కొనుగోలు డబ్బులు రైతులకు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలని మాలేపాటి సుబ్బానాయుడు డిమాండ్ చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి చేరుకున్న ఆయన... తమకు ధాన్యం అమ్మిన డబ్బులు ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు. అనంతరం సుబ్బానాయుడు డిఎంతో ఫోన్‌లో మాట్లాడి పది రోజులలో రైతులకు డబ్బులు అందేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో భారీ సంఖ్యలో రైతులతో వంటావార్పు కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలి

● ఆత్మకూరులో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన అభ్యర్థి పరిచయ కార్యక్రమం




ఆత్మకూరు: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి శ్రేణులకు కోరారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అభ్యర్థి పరిచేయ కార్యక్రమం శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం నేతలు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలని, ఓటర్ లిస్ట్‌పై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే చేతిని కొడతారా?

● మీరు రక్తపాతం చేసినా మేము అన్నదానమే చేస్తాం



మడకశిర: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను తొలగించడమే కాకుండా టీడీపీ నాయకులు ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్లను సైతం వైసీపీ నేతలు అడ్డుకోవడం దారుణమని మడకశిరలో పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కె. ఈరన్న పిలుపు మేరకు మంగళవారం గుడిబండ పట్టణంలో అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాండురంగప్ప, మాజీ శాసన సభ్యులు ఈరన్న తనయుడు సునీల్, జిల్లా కార్యదర్శి ఎస్. రవిభూషన్, గుడిబండ మాజీ ఎంపీపీ హనుమంతరాయ, సీనియర్ నాయకుడు, సుధాకర్, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్రనరసింహ, జిల్లా అధికార ప్రతినిధి జయరామిరెడ్డి, మడకశిర మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, అశ్వత్థమప్ప, కన్వీనర్ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ మాలింగప్ప, రైతు సంగం ఉపాధ్యక్షుడు మారేగౌడ్, భోజేగౌడ్ జమ్మలబండ, సర్పంచ్ నరేంద్ర, లోకేష్, మాలింగప్ప, శివన్న, కె.శివ, సుధ, జానీ, డీలర్ కుమార్, చితప్ప, రంగస్వామి, ఈరన్న, విరుపక్షప్ప, సనీరప్ప, రుద్రముని, గోవిందప్ప, మరియు క్రిష్టప్ప, పల్లి మంజునాథ్ గౌడ్, పతికుంట నరేష్, కరియన్న, శ్రీనివాసులు, రఘు, హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు.

## పి.గన్నవరంలో టీడీపీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



పి.గన్నవరం: రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు కూల్చివేడాన్ని నిరసినస్తూ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలోని పి.గన్నవరంలో టీడీపీ నేతలు ఒక్క రోజు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్పీటీసీ చైర్మెన్ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ కోకన్వీనర్ నామన రాంబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు డొక్కా జగన్నాథం(నాధ్ బాబు) రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ఆర్డీ సభ్యుడు దళిత రత్న నేదునూరి వీర్రాజు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి సంసాని పెద్దిరాజు, గన్నవరం ఎంపీపీ అంబటి భూలక్ష్మి, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కా వీరవెంకట సత్యనారాయణ, జిల్లా రైతు కమిటీ ఉపాధ్యక్షులు ఆరుమిల్లి లాల్ బాబు,తోలేటి సత్తబాబు, పెచ్చెట్టి వెంకట సత్యనారాయణ (పెద్ద) తదతుర్లు పాల్గొన్నారు.

## పేదలకు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యం

- జియ్యమ్మవలసలో అన్నా క్యాంటీన్ ప్రారంభించిన జగదీశ్వరి



కురుపాం: పేదలకు అన్నం పెట్టడమే టీడీపీ లక్ష్యమని కురుపాం ఇన్ఛార్జ్ తోయక జగదీశ్వరి వ్యాఖ్యానించారు. కురుపాం నియోజకవర్గం జియ్యమ్మవలస మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పల్లా రాంబాబు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, ఎస్ టి ఉద్యోగుల సంఘ నాయకులు నందివాడ కృష్ణబాబు, సత్యం నాయుడు, శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని ఒక బఫూన్: రమేష్‌కుమార్‌రెడ్డి



రయచోటి: కొడాలి నాని రాష్టంలో ఒక బఫూన్ లాంటి వాడని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం స్థానిక రాయచోటి టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి దగ్గర మెప్పు పొందేందుకే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులపై వ్యకిగత దూషణలకు దిగడం సిగ్గుచేటన్నారు. మూడున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఒరిగిదేమీ లేదని, అవినీతిలో మాత్రం అనేక అవార్డులు సాధించాలని దుయ్యబట్టారు. కొడాలి నాని వ్యాఖ్యలపై మహిళా లోకం సిగ్గుతో తలదించుకుంటుందని, గుడివాడ నియోజవర్గంలో ప్రజలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను విశ్వసించరని అన్నారు. వైసీపీ నాయకులు ఇసుక మాఫియా, ఎర్ర చెందనం, క్రికెట్ బెట్టింగ్, భూ కబ్జాలలో దోచుకుంటున్నారని రాబోయే రోజుల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహకపు కార్యదర్శి జయరాం, గాలివీడు మండల ఇన్‌చార్జ్ సత్యరెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఆర్గనేజింగ్ సేకరేటరీ చలపతి, చిన్నమండెం మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, అజంతుల్లా సిద్ధక వెంకట్రామిరెడ్డి, రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నానిని తరిమికొట్టడం ఖాయం

- నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



నెల్లూరు: కొడాలి నానీని రాష్టం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, టీడీపీ నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. చంద్రబాబు నేర్పిన సంస్కారంతో ఇప్పటి వరకు ఓపిగ్గా ఉన్నామని, ఇక సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. తండ్రి వయస్సున్న చంద్రబాబునుద్దేశించి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణంగా ఉన్నాయని, నానికి కళు నెత్తికెక్కి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడాలి నాని వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కొడాలి నాని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈనేపధ్యంలో పోలీసులకు టీడీపీ కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం చేటుచేసుకుంది. అనంతరం కోటంరెడ్డి మాట్లాడుతూ.. పోలీసులు తమను అడ్డుకుంటే.. తిరగబడతామని హెచ్చరించారు. ఎవరికి పుట్టాడో కూడా తెలియని నాని.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే నాలుక చీరేస్తామని కోటంరెడ్డి హెచ్చరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే కార్యకర్తలే అతన్ని పరిగెత్తించి కొడతారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కార్పొరేటర్లు, రాష్ట స్థాయి నాయకులు, మహిళలతో పాటు పిట్టి సత్యనాగేశ్వరావు, కప్పిర శ్రీనివాసులు, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, మామిడాల మధు, కువ్వరపుబాలాజీ, జహీర్,ప్రశాంత్, మొయినిద్దీన్, జాకిర్, సాభిర్ ఖాన్,హయత్,తిరుముల నాయుడు, ఆకుల హనుమంత్, నౌషాద్, నాగేంద్ర, ప్రవీణ్, అబ్దుల్ మస్తాన్, విజయ, రేవతి, శ్రీదేవి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పొట్ట కొట్టొద్దు జగన్‌రెడ్డి

- పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కొనసాగించాలి: పల్లె



పుట్టపర్తి: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేసి పేదల కడుపు కొట్టొద్దని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండల కేంద్రంలో ఒక రోజు అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం కార్యక్రమాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ... పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను టీడీపీ చేపట్టిందని దాన్ని ప్రభుత్వం కొనసాగించేలా చూడాలని, లేదంటే ప్రజలు తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అన్న క్యాంటీన్లను ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. టీడీపీ పేదల ఆకలి తీరుస్తుంటే ఓర్చుకోలేని జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు ధ్వంసం చేసే దుర్మార్గపు చర్యకు పూనుకోవడం దారుణమన్నారు. వైసిపి పాలనతో ప్రజలు బాగా విసిగిపోయారని, 2024 ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఏపీ అభివృద్ధి కొనసాగుతుందని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న రాక్షస పాలనకు ప్రజలు చమర గీతం పాడే రోజులు దగ్గర్లో ఉన్నాయని, మళ్ళీ చంద్రన్న ముఖ్యమంత్రిగా అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని మెజార్టీ ప్రజలు కోరుకొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల కన్వీనర్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పెనమలూరు: గత కొద్దిరోజులుగా జగన్‌రెడ్డి దోపిడీ పాలనకు వ్యతిరేకంగా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న బాదుడే బాదుడు కార్యక్రమాన్ని మూడో రోజు సాయంత్రం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పన్నుల వాతలు, ధరల మోతలు, చార్జీలు/పన్నుల షాకులపై వివరంగా ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి అంగిరేకుల మురళి, 4వ వార్డు అధ్యక్షురాలు బొప్పన లావణ్య, 121వ పోలింగ్ బూత్ కన్వీనర్ అందె రాజశేఖర్,పెనమలూరు నియోజకవర్గ ఐటిడిపి కోఆర్డినేటర్ రావి వెంకట రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో పార్టీ సమన్వయ కమిటీ సమావేశం



సూళ్లూరుపేట: సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ పార్లమెంట్ సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రివర్యులు తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి పనబాక లక్ష్మీ, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో జరుగుతున్న1. బాదుడే బాదుడు కార్యక్రమం, 2.సభ్యత్వ నమోదు. 3. పార్టీ సంస్థాగత కమిటీలు నియామకం. 4. సమన్వయ కమిటీ సభ్యుల నియామకం. 5. అధ్యక్షుల అనుమతితో ఇతర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి, మాజీ నూడా డైరెక్టర్ గూడూరు రఘునాథ రెడ్డి, 6 మండలాల అధ్యక్షులు రెండు పట్టణాల అధ్యక్షులు మరియు సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డిని చీదరించుకుంటున్న మైనార్టీలు

**• మూడేళ్లుగా దుల్హన్ పథకాన్ని మూలనబెట్టారు : అమీర్‌బాబు**




కడప: జగన్‌రెడ్డిని మైనార్టీలు చీదరించుకుంటున్నారని, మూడేళ్లుగా దుల్హన్ పథకాన్ని మూలనబెట్టారని కడప జిల్లా టీడీపీ ఇన్‌ఛార్జ్ వి.ఎస్ అమీర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదన్న ఉద్దేశంతోనే దుల్హన్ పథకాన్ని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు ప్రవేశపెట్టారని, అటువంటి పథకాన్ని మూడేళ్లుగా జగన్‌రెడ్డి మూలనబెట్టి.. ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు దుల్హన్ పథకాన్ని మరోసారి తెరపైకి తీసుకొస్తారని అమీర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పస్తులుండండి పండగ పూట పరమాన్నం పెడతా అన్నట్లు జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రతి యేటా రాష్ట్రంలో లక్షా ఇరవై వేల పెళ్లిళ్లు జరుగుతున్నాయి. పెళ్లిళ్లు చేయలేని పరిస్థితుల్లో ఉన్న పేదవాళ్లు అప్పులు తెచ్చి చేస్తున్నారు. తలలు తాకట్టు పెట్టి మైనారిటీలు నేడు పెళ్లిళ్లు చేసుకునే పరిస్థితి ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పిట్టలదొరలాగా నోటికొచ్చినట్లు జగన్ మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెళ్లికి యాభైవేలు సరిపోవు లక్ష రూపాయలు ఇస్తానని చెప్పారు. మూడేళ్లుగా ఏ ఒక్క ఆడబిడ్డ పెళ్లికైనా ఆర్థిక సాయం చేశావా జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం విడుదల చేసిన జీవో చూస్తే విచిత్రంగా ఉందని, లబ్ధిపొందాలంటే పదవ తరగతి ఖచ్చితంగా చదవాలని నిబంధన పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హత ఉన్న ప్రతి మైనారిటీ సోదరుడు ఈ ప్రభుత్వ బూటకాన్ని నిలదీయాలి. మైనారిటీల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వ మాదిరి అమలు చేయాలన్నారు. అడ్డగోలుగా ప్రజాధనాన్ని లూటీ చేయడమే పనిగా పెట్టుకున్న జగన్‌రెడ్డి కార్మికులకు ఉపయోగపడే చంద్రన్న భరోసా పథకాన్ని రద్దు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమములో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వికాష్ హరి, నగర అధ్యక్షులు సానపురెడ్డి, శివకొండా రెడ్డి, నగర ప్రధానకార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర నాయకులు సానపురెడ్డి రవిశంకర్‌రెడ్డి, సి.యస్. నాసర్ ఆలీ, చావలమూడి శివ, కొమ్మలపాటి సుబ్బరాయుడు, 47వవార్డ్ ఇన్చార్జ్ జనారెడ్డి, హమీద్ బుఖారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలి

**• వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ డిమాండ్**



ఉయ్యూరు: విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రెండు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. వుయ్యూరు నగర పంచాయతీ 15 వార్డులో విద్యుత్ షాక్‌తో మరణించిన ఎడ్లపల్లి రాములమ్మ, ఎడ్లపల్లి రామయ్య కుటుంబాలను మంగళవారం ఆయన పరామర్శించారు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ రెండు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రామయ్య, రాములమ్మ మరణం రెండు కుటుంబాలకి తీరని లోటని, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రెండు నిండు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమైన విషయమని, పేద కుటుంబాలు అయినటువంటి ఆ రెండు కుటుంబాలకి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడితే మా డిపార్ట్మెంట్ తరపున చెరొక ఐదు లక్షలు ఇస్తామన్నారని, ఆడపిల్లలు కలిగిన ఆ రెండు కుటుంబాలకు విద్యుత్ అధికారులు ఇచ్చే డబ్బులు ఎటు సరిపోవు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు మరియు రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి చొప్పున గవర్నమెంట్ ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ, టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, 12వ వార్డు అధ్యక్షులు బూరెలనరేష్, మీసాల అప్పలనాయుడు, కటారి తిరుపతిరావు, శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టేపాలెంలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



నెల్లూరు: నెల్లూరు రూరల్ మండలం, పొట్టే పాలెం గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు గ్రామ టీడీపీ నేతలు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి బాదుడే బాదుడు కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న తీరుని, పెరిగిన నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు మరియు కరెంట్, ఆర్టీసి చార్జీలు వంటి అంశాలపై ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

# కమలాపురంలో కొడాలి నాని శవయాత్ర



కమలాపురం: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆయన కుటుంబాన్ని తప్పుగా మాట్లాడిన కొడాలి నాని తలను తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ ప్రధాన ద్వారానికి వేలాడదీస్తామని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ హెచ్చరించారు. నియోజకవర్గ కేంద్రమైన కమలాపురంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో కొడాలి నాని చిత్రానికి పాడే కట్టి శవ యాత్ర నిర్వహించారు. అనంతరం పట్టణంలోని హిందూ శ్మశాన వాటికలో దహన క్రియలు

● నాని వ్యాఖ్యల వెనుక జగన్‌రెడ్డి ఉన్నాడు

చేపట్టారు. కొడాలి నానికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామన్నారు. చంద్రబాబునాయుడు గురించి ఆయన కుటుంబం గురించి మాట్లాడే అర్హత కొడాలి నానికి లేదని, మంత్రి పదవి వస్తుందనే ఆశతో చంద్రబాబునాయుడు ఆయన కుటుంబంపై చెత్త వాగుడు వాగుతున్నాడని మండిపడ్డారు. కొడాలి బూతుపురాణం వెనుక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఉన్నాడని, కాబట్టే ఆయన ఈ విధంగా రెచ్చిపోతున్నాడని అన్నారు. రాజకీయాలబ్ధికోసం నీచ స్థాయికి దిగజారడం కొందరు వైసీపీ పార్టీ నాయకులకే చెల్లిందన్నారు. కొడాలి నానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని సాయినాథ్‌శర్మ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్ రావు, రైతు సంఘం నాయకుడు కల్లూరు జనార్దన్ రెడ్డి, కమలాపురం నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు ఎల్ వి రామమునిరెడ్డి, రమణారెడ్డి, అంకిరెడ్డి రాజేంద్ర రెడ్డి, నాగేంద్ర రెడ్డి, శివారెడ్డి, గుండం చంద్రారెడ్డి, బి మహేశ్వర రెడ్డి, ఎం పి టి సి నాగరాజ, ఆచారి హరిత, సుధాకర్, మహమ్మద్ రఫీ, నామాల రాజా, వెంకట శివా, సుబ్బిరెడ్డి, సంద్యాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొడాలినానికి శ్రీకాళహస్తిలో పిండ ప్రదానం



శ్రీకాళహస్తి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులపై మాజీ మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శ్రీకాళహస్తిలో టీడీపీ శ్రేణులు వినూత్నంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కృష్ణమనాయుడు శ్రీకాళహస్తి స్వర్ణముఖి నదిలో పిండ ప్రదానం చేసి కర్మకాండ చేశారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నేత రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ కొడాలి నాని భాష మార్చుకోవాలని, సభ్య సమాజం తలదించుకునే విధంగా మాట్లాడితే ప్రజలే తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదని, ఒళ్ళు దగ్గర పెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఈశ్వర్ రెడ్డి బత్తయ్య, పార్టీ ఏర్పేడు మండల బీసీ సెల్ మునయ్య, మండల యువతా అధ్యక్షుడు గుణయాదవ్, పార్టీ నాయకులు వెంకటాద్రి నాయుడు, రఘురాం చౌదరి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



అద్దంకి: 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని శ్రేణులకు అద్దంకి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం సంతమాగులూరులోని ఎమ్మెల్యే అతిథి గృహంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు అనుబంధ సంఘాల నాయకులు క్లస్టర్/యూనిట్/బూత్ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,బూత్ కన్వీనర్లు ఓటరు లిస్టులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తతతో వ్యవహరించాలని, తెదేపా సభ్యత్వ నమోదు వేగవంతం

● పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవి పిలుపు

చేయాలని కార్యకర్తలకు నాయకులకు గొట్టిపాటి రవికుమార్ దిశానిర్దేశం చేశారు. అనంతరం గ్రామాల వారీగా పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమై సమీక్షి నిర్వహించారు. ప్రజలకు మద్దతుగా.... కార్యకర్తలకు భరోసాగా నేతల పోరాటాలు ఉండాలని సూచించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనతో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నారనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ఈ రాష్ట్రంలోని దళితులు,గిరిజనులు ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి వాళ్ళకే శఠగోపం పెట్టారని దుయ్యబట్టారు. స్వాతంత్ర్యం వచ్చాక అమలు అవుతున్న అనేక పథకాలను రద్దు చేసిన ప్రభుత్వం వైకాపాయేనన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ చేపట్టాలన్నారు. గత తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన దళితుల 27 పథకాలు రద్దు చేసిన ఘనత జగన్‌రెడ్డిదేనని రవి కుమార్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మండల/గ్రామ పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బాపట్లలో బాదుడే బాదుడు



బాపట్ల: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్, ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు సమస్యలు గురించి ప్రజలకు వివరిస్తూ బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో యాజలి గ్రామంలో టీడీపీ శ్రేణులు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేరుతో కొందరికి డబ్బులు పంచి పన్నుల పేరుతో అందరి దగ్గరి నుండి వసూలు చేస్తుందన్నారు. కల్తీ మద్యం ద్వారా ప్రజల ప్రాణాలు తీస్తున్న జగన్‌రెడ్డికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదన్నారు. రాష్ట్రంలోని ఇసుకును వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని రాష్ట్రం అన్ని విధాలుగా సర్వనాశనమైందన్నారు. రాష్ట్రాన్ని మళ్ళీ గాడిన పెట్టాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భాస్కరరావు సూర్యనారాయణ, సుబ్బారావు, మునలయ్య, ఏసుబాబు, వీర రాఘవయ్య, గుడారయ్య, సాంబయ్య. రెడంకయ్య, భూపతిరావు, వెంకటస్వామి, ఏడుకొండలరెడ్డి, సుజాత నాగేంద్రరెడ్డి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న జగన్‌రెడ్డి : ప్రభాకర్ చౌదరి



అనంతపురం: విద్యుత్ చార్జీలు, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్న జగన్‌కు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వం తీరుపై సోమవారం 14 డివిజన్ నందు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 డివిజన్ అధ్యక్షులు మేదర శ్రీ వర్ధన్, నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి నారాయణ స్వామి యాదవ్, రాష్ట్ర టీఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు గుర్రం నాగభూషణ, జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షులు మేకల వెంకటేష్ గౌడ్, దాసరి శ్రీధర్, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధులు శిరిశాల రాంబాబు ,చీరాల నరేష్, స్వామిదాస్, సరిపోటీ శ్రీకాంత్, నగర తెలుగు యువత అధ్యక్షులు బొమ్మినేని శివ, గోపాల్ గౌడ్, పూల భాష, రజాక్, కాకర్ల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శాపంగా మారిన జగన్‌రెడ్డి

● రాయచోటిలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



రాయచోటి: వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు శాపంగా మారిందని తెలుగుదేశం పార్టీ రాయచోటి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి, టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌లు అన్నారు. మంగళవారం రాజంపేట పార్లమెంట్ ఆధ్వర్యంలో రాయచోటి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ నిరుద్యోగ ఆగ్రహ దీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులను చదువులు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జీవో 77 తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్నారని వెంటనే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 117 జీవో తీసుకొచ్చి పాఠశాలలు విలీనం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు చదువు దూరం చేయడం బాధాకరమన్నారు. ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల పోస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు వెంటనే పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు చంద్రబాబు నాయుడు, భానుప్రకాష్ యాదవ్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు కటారు శివ, పార్లమెంట్ అధికారం ప్రతినిధి సాయి ప్రతాప్, రాయచోటి నియోజకవర్గ అధ్యక్షులు దేవేంద్ర ప్రసాద్, పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షులు కాలవగడ్డ మునీంద్ర, పీలేరు నియోజవర్గ అధ్యక్షులు ఎన్టీఆర్ నవీఫ్, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేష్, పార్లమెంట్ కార్య నిర్వహక కార్యదర్శి సాయి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వై నాగేశ్వరరావు, నాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నానిని సమాజం నుంచి వెలేయాలి

● వేలేరుపాడు మండలంలో టీడీపీ శ్రేణుల ఆందోళన



పోలవరం: చంద్రబాబునాయుడు ఆయన కుటుంబాన్ని విమర్శించే స్థాయి కొడాలి నానికి లేదని, నోరు అదుపులో పెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని టీడీపీ శ్రేణులు హెచ్చరించారు. మంగళవారం కొడాలి నాని వ్యాఖ్యలను ఖండించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ మాట్లాడుతూ మాజీ మంత్రి కొడాలి నాని తన భాషని మార్చుకుంటే మంచిదని, తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. కొడాలి నాని బూతు వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఉన్నారని, కాబట్టే ఇంత వరకు ఆయన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే కొడాలి నానీని ఉపయోగించి విషయాన్ని పక్కదారి పట్టించారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా కేవలం బూతులు తిడుతూ కొడాలి నాని కాలం గడుపుతున్నారని అన్నారు. బూతుల నానికి ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని, నాని లాంటి వ్యక్తిని సమాజం నుంచి వెలేయాలన్నారు. కొడాలి నాని వ్యాఖ్యల వెనుక జగన్‌రెడ్డి ఉన్నారని, రాబోయే రోజుల్లో వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కట్ట రాంబాబు, శాఖమూరి సంజీవులు, కృష్ణ, సుధాకర్,నయిమ్, నాగేశ్వరావు, లక్ష్మయ్య, ముత్యాలరావు, పోసి, భాష, విష్ణు, చిట్టి బాబు,సలీం, రామారావు, సుధాకర్, వెంకన్న, పండు, మల్లేషు, అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలి

● శ్రేణులకు ముత్తుముల అశోక్‌రెడ్డి పిలుపు



గిద్దలూరు: ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గంలోని టీడీపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ తనకు సహకరించాలన్నారు. అనంతరం అశోక్ రెడ్డి మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు విద్యావంతుడు పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న కంచర్ల శ్రీకాంత్ చౌదరిని ప్రకటించటం చాలా సంతోషకరమైన విషయమని, గిద్దలూరు నియోజకవర్గం నుండి 2019 నాటికీ గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరి ఓటు నమోదు చేయించి వారి చేత టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ గ్రామ స్థాయిలో కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు గిద్దలూరు పట్టణ అధ్యక్షులు బీసి మండల అధ్యక్షులు పార్లమెంట్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు మైనార్టీ నాయకులు, ఎస్సి సెల్ నాయకులు, తెలుగుయువత సభ్యులు, ఐటీడీపి సభ్యులు, టీడీపీ అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ద్రోహి జగన్ మోహన్ రెడ్డి దిగిపోవాలి

● బాదుడే బాదుడులో కార్యక్రమంలో కోవెలమూడి రవీంద్ర



గుంటూరు: పేదల ద్రోహి జగన్‌రెడ్డి దిగిపోవాలని, అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజవర్గం 45వ డివిజన్ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్లోని సమస్యలను అక్కడి ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. వీధులలోని రోడ్డులు గుంతలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక మురుగు నీరు తమ ఇళ్ళ ఎదుట నిల్వవుంటున్నాయని వాపోయారు. జగన్ రెడ్డి ధన దాహం వల్ల వైసీపీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి సరైన ఉపాధి లేక పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, అవినీతి సొమ్మును వెనకవేసుకుంటూ పాలనను గాలికి వదిలివేసి అవినీతి చక్రవర్తిగా తయారయ్యారని దుయ్యబట్టారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓడిపోతామనే అభద్రతా భావంలో ఉంటూ టీడీపీ వాళ్లపై దాడులకు దిగుతున్నారని, మైనారిటీ, ఎస్సి, ఎస్టి, బీసీలను మోసం చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు పట్టెడు అన్నం పెట్టలేనిది ఈ ప్రభుత్వం

● రంపచోడవరంలో టీడీపీ ఆధ్వర్యంలో అన్నాక్యాంటీన్

రంపచోడవరం: పేదల నోటి దగ్గర కూడును కూడా జగన్‌రెడ్డి లాగేస్తున్నారని, టీడీపీ ఇన్‌ఛార్జ్ వంతల రాజేశ్వరి ధ్వజమెత్తారు. మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఒక్కరోజు అన్నా క్యాంటీన్‌ను మంగళవారం ఆమె అడ్డతీగల మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన వందలాది మందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి, అరకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంఘం శ్రీకాంత్,రంపచోడవరం మండలాధ్యక్షులు కారం సురేష్ బాబు, గంగవరం మండల అధ్యక్షులు పాము అర్జున్, రాజవొమ్మంగి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.


జగన్ రెడ్డి విషపునీయత
ఎన్నికల ముందు -
అమరావతి రైతులకు మాటిస్తున్నా,
ఇక్కడే ఇల్లు కడుతున్నా,
అమరావతిలోనే రాజధాని ఉంటుంది
ఎన్నికల తరువాత -
అమరావతి రైతులకు మోసం

NTR TRUST
WE WORK THE TALK!

Nutriful

# న్యూట్రిఫుల్

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సమతుల్య ఆహారం,
వ్యాయామంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై
సూచనలను అందిస్తుంది "న్యూట్రిఫుల్"

న్యూట్రిఫుల్ యాప్‌ని
డౌన్‌లోడ్ చేసుకోవడానికి
స్కాన్ చేయండి

## న్యూట్రిఫుల్ ప్రయాణాన్ని ప్రారంభించండి

- డైట్ ప్లాన్
- ఫిట్‌నెస్ ప్లాన్
- న్యూట్రాస్యూటికల్స్ సలహాలు
- జీవనశైలి మార్పులు

న్యూట్రిఫుల్ గురించి మరింత సమాచారం కొరకు
**+91 888 111 0468**
కి వాట్సాప్ చేయండి